Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

శనివారం, ఆగస్టు 16, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

### గగన్‌యాన్‌లో జీవన్-1 ప్రయోగం: షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్

సూళ్లూరుపేట: గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగమైన జీవన్-1 ప్రయోగాన్ని ఈ ఏడాదిలోనే చేపడతామని షార్ డైరెక్టర్ ఈఎస్ పద్మకుమార్ తెలిపారు. శుక్రవారం షార్‌లో మీడియాతో మాట్లాడారు. జీవన్%-%1 అనంతరం జీ-2, జీ-3 లాంటి ప్రయోగాలుంటాయని తెలిపారు. పలు ప్రయోగాల అనంతరం 2035లో మానవ సహిత గగన్‌యాన్ మిషన్ ఉంటుందని పేర్కొన్నారు.





# కృష్ణా, గోదావరిలో శాశ్వత హక్కులు సాధిస్తాం

**ప్రజల్లో సెంటిమెంట్ రగిల్చేందుకు కొందరి కుట్రలు .. ఎవరెన్ని ఎత్తులు వేసినా చిత్తు చేస్తాం**

**ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ విజన్ 2047 పత్రం**

**సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన.. స్వాతంత్ర్య వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్**

**గోల్కొండ కోటలో ఘనంగా వేడుకలు**

హైదరాబాద్: 'కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా సాధించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీ పడదు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే.. జలాల్లో శాశ్వత హక్కులు సాధించేలా ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ఇందులో ఎవరు ఎన్ని ఎత్తులు వేసినా చిత్తు చేస్తాం. ప్రజల దృష్టి మరల్చేందుకు సెంటిమెంట్‌ను రగిలించాలని కొందరు చేస్తున్న కుట్రలను తిప్పికొడతాం. అందుకోసం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలి'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం గోల్కొండ కోటపై ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన గురించి దాదాపు గంటపాటు ప్రసంగించారు. గత పాలకులు రూ.లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్టు కూలిపోయి ఆ నిధులు గోదాట్లో కలిసిపోయినా, ఆ ప్రాజెక్టు నుంచి చుక్క నీరు రాకున్నా ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణను అగ్రస్థానంలో నిలిపామని సీఎం తెలిపారు.

**సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన..**

రాష్ట్రంలో 20 నెలల కాంగ్రెస్ పాలనలోనే తెలంగాణను దేశానికే రోల్‌మోడల్‌గా నిలిపామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'నేను సీఎంగా బాధ్యతలు స్వీకరించగానే రాష్ట్రంలో

(మిగతా 2వ పేజీలో)

# దుస్సాహసానికి దిగారో గుణపాఠం తప్పదు

పాక్‌కు ప్రధాని మోదీ హెచ్చరిక .. అణు బెదిరింపులు ఇక చెల్లవు

పాక్ ఆర్మీ చీఫ్‌కు చురకలు .. 'సిందూర్'తో దాయాదికి నిద్రలేని రాత్రులు

ఉగ్ర పోషకులూ ఇకపై ఉగ్రవాదులే .. ఇదే నయా భారత నవమంత్రం

ఎర్రకోట సాక్షిగా మోదీ స్పష్టీకరణ .. సుదీర్ఘంగా 103 నిమిషాల ప్రసంగం

సరికొత్త జీఎస్టీ సంస్కరణలు తెస్తున్నాంఈ దీపావళికి ప్రజలకు డబుల్ బొనాంజా

రూ. లక్ష కోట్లతో కొత్త పథకం తెస్తాం .. ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే యువతకు రూ. 15 వేలు.. 3.5 కోట్ల మంది యువతకు ఉపాధి

న్యూఢిల్లీ: దాయాది గుండెలదిరేలా ప్రధాని నరేంద్ర మోదీ సింహనాదం చేశారు. పహల్గాం పాశవికత్వం వెనక పాక్ ప్రమేయాన్ని ప్రస్తావిస్తూ పలుగు రాళ్లతో నలుగు పెట్టారు. "పహల్గాం ఉగ్రోన్మాదానికి ప్రతీకారంగా మన సైన్యం చేసిన 'సిందూర' గర్జన తాలూకు భయంతో శత్రు దేశం నేటికీ నిద్ర లేని రాత్రులు గడుపుతోంది. మన దళాలు పాక్ భూభాగంలో వందలాది కిలోమీటర్ల మేరకు చొచ్చుకెళ్లి మరీ ఉగ్ర, సైనిక లక్ష్యాలను తుత్తునియలు చేశాయి. ఆ విధ్వంసానికి సంబంధించి నేటికీ రోజుకో కొత్త కబురు తెరపైకి వస్తోందంటే అతిశయోక్తి కాదు" అంటూ ఎద్దేవా చేశారు. మళ్లీ అలాంటి దుస్సాహసానికి దిగితే దాయాదికి జన్మలో మర్చిపోలేని రీతిలో గట్టి గుణపాఠం నేర్పి తీరతామంటూ ప్రతినబూనారు. అణు బెదిరింపులకు జడిసే రోజులు గతించాయంటూ పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్‌కు పదునైన హెచ్చరికలు జారీ చేశారు. అటువంటి మతిలేని ఉన్మాదానికి దిగితే దీటుగా బదులిస్తామని స్పష్టం చేశారు.

"60 ఏళ్లుగా భారత రైతుల పొట్ట కొడుతూ పాక్ పొలాలను తడుపుతున్న ఏకపక్ష సింధూ నదీ జల ఒప్పందం శాశ్వతంగా కాలగర్భంలో కలిసినట్టే. నీరూ నెత్తురూ కలిసి పారడం జరగని పని" అంటూ కుండబద్దలు కొట్టారు. "భరత జాతి దశాబ్దాలుగా పదేపసదే ఉగ్ర భూతానికి బలవుతూ వస్తోంది. దాయాది దన్నుతో జాతి గుండెను ఉగ్ర పోట్లు పదేపదే చీలుస్తూ వచ్చాయి. అది ఇకపై సాగదు. ఉగ్రవాదానికి మహారాజ పోషకులుగా మారి దానికి జవసత్వాలు అందజేస్తున్న దేశాలు, శక్తులను కూడా ఇకపై విడిగా చూడబోం. వారినీ ఆ ముష్కరులతో సమానంగా శిక్షించి తీరతాం. ఇదే మా నయా మంత్రం" అంటూ పాక్‌కు పెను హెచ్చరికలు చేశారు. "వారి మధ్య ఎలాంటి తేడా లేదు. ఇద్దరూ మానవాళికి సమాన శత్రువులే" అని స్పష్టం చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎర్రకోటపై

(మిగతా 2వ పేజీలో)



## తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది ::: కెటిఆర్ ఆరోపణలు

**తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయింది**

**స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడం**

**సిఎం 51 సార్లు ఢిల్లీకి అప్ అండ్ డౌన్ చేశారు**

**రాష్ట్రంలో ప్రతి చిన్న పనికి ఢిల్లీ వైపే చూడాల్సిన దుస్థితి ఉంది**

**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

**తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం**

**జాతీయ జెండాను ఆవిష్కరించిన కెటిఆర్**



హైదరాబాద్ : రాష్ట్రంలో ఢిల్లీ కిరాయి పాలన మొదలైందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. స్వాతంత్ర్యం అంటే సొంతంగా పరిపాలించుకోవడమే కాదు ఆత్మగౌరవంతో బతకడం అని పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వంలో పదేళ్ల పాటు ఆత్మగౌరవంతోనే బతికామని, కానీ ఇప్పుడు మళ్లీ ఢిల్లీ పాలన తెలంగాణ ప్రజల నెత్తి మీద

(మిగతా 2వ పేజీలో)

## ఓట్ల చోరీ జరిగితే వాళ్లకు అన్ని సీట్లు ఎలా వచ్చాయి: బండి సంజయ్

హైదరాబాద్: దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరిగిందని కాంగ్రెస్ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కొద్ది రోజులుగా ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. తాజాగా ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఓట్ల చోరీకి, బిజెపికి ఏం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. యూసుఫ్‌గూడలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాంచంద్ర రావుతో కలిసి ఆయన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "ఓట్ల చోరీ జరిగితే ఇండి కూటమికి 230 ఎంపి సీట్లు వచ్చేవా? బిజెపికి 240 ఎంపి సీట్లు మాత్రమే ఎందుకు వచ్చాయి. ఓట్ల చోరీ జరిగితే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా? ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని అన్నారు.





## అయ్యా రేవంత్ రెడ్డి పదవులూ మీకే.. పైసలూ మీకేనా?

::: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

## కెసిఆర్‌ను కలుసుకున్న కవిత

**ఉన్నత విద్య కోసం అమెరికా వెళుతున్న తన కుమారుడికి ఆశీర్వాదం ఇప్పించిన కవిత**

**నేడు కుమారుడితో కలిసి అమెరికాకు వెళ్లనున్న ఎమ్మెల్సీ**

**సెప్టెంబర్ 1న తిరిగి హైదరాబాద్‌కు**





వాయిస్ టుడే

శనివారం,
ఆగస్టు 16, 2025

# కృష్ణా, గోదావరిలో శాశ్వత హక్కులు సాధిస్తాం



ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాం. మా ఆలోచనలో స్పష్టత, పారదర్శకత ఉంది. అందరినీ కలుపుకొని అద్భుతాలు సృష్టించే సమ్మిళిత అభివృద్ధి విధానాన్ని ఎంచుకుని 20 నెలల్లోనే దేశానికి రోల్ మోడల్‌గా నిలబెట్టాం. సంక్షేమానికి కేరాఫ్ కాంగ్రెస్ పాలన. రూ.13 వేల కోట్ల వ్యయంతో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. ఇది కేవలం ఆకలి తీర్చే పథకం కాదు.. ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే పథకం. 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి కొత్త చరిత్ర రాశాం. ఇందిరమ్మ రైతు భరోసా కింద 70,11,184 మంది రైతులకు సాయం అందించాం. 7,178 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి చివరి గింజ వరకు కొన్నాం. సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. రైతు సంక్షేమానికి రూ.1.13 లక్షల కోట్లు ఖర్చు చేశాం. రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాం. సమగ్ర కులగణన ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు రంగం సిద్ధం చేశాం. ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తెచ్చాం. 27 ఎకరాల విస్తీర్ణంలో రూ.2,700 కోట్లతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీని ద్వారా వారికి ఇప్పటివరకు రూ.6,790 కోట్లు ఆదా అయ్యాయి. 20 నెలల్లోనే దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం'అని సీఎం వివరించారు.

**రాష్ట్రంలో డ్రగ్స్‌కు తావులేదు**

గడచిన పదేళ్లలో యువతను మత్తుకు బానిసలను చేసే కుట్ర జరిగిందని సీఎం ఆరోపించారు. ఆ కుట్రను తాము ఛేదించామని చెప్పారు. ఇప్పుడు రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాట వినబడటానికి వీలు లేకుండా కఠినంగా వ్యవహరిస్తున్నామని, ఈగల్ పేరుతో ఏర్పాటైన వ్యవస్థ రాష్ట్రం మూల మూలలా నిషితంగా నిఘా పెట్టిందని తెలిపారు.

**గేమ్ ఛేంజర్‌గా తెలంగాణ..**

ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టాలన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని సీఎం తెలిపారు. '2047 నాటికి స్వతంత్ర భారతం శత వసంతాలు పూర్తి చేసుకుంటుంది. అప్పటికి దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణను నిలిపేలా కీలక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఈ లక్ష్యం దార్శనిక పత్రమే తెలంగాణ రైజింగ్ 2047. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్‌రీ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. మూసీ పునరుజ్జీవం నుంచి మొదలై గ్రామీణ తెలంగాణ వ్యవసాయ వికాసం వరకు ఈ విజన్‌లో విస్పష్టంగా ఉండబోతోంది. వరదలతో అతలాకుతలం అవుతున్న హైదరాబాద్‌ను సుందరమైన నగరంగా మార్చే సంకల్పాన్ని ఇది ఆవిష్కరిస్తుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణమయ్యే ఫ్యూచర్ సిటీ ఆధునిక ప్రపంచానికి గేట్ వేగా ఏ విధంగా ఉంటుందో ఈ పత్రం వెల్లడిస్తుంది. రీజినల్ రింగ్ రోడ్డు తెలంగాణ పురోగతికి రాచమార్గంగా ఎలా నిలవబోతోందో చెప్పబోతున్నాం. డిసెంబర్ నాటికి దాన్ని ఆవిష్కరిస్తాం'అని సీఎం తెలిపారు.

**హైడ్రా అద్భుతంగా పని చేస్తోంది**

హైదరాబాద్ నగరంలో హైడ్రా అద్భుతంగా పనిచేసి కబ్జాకు గురైన చెరువులను పునరుద్ధరిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హైడ్రాను ప్రతిపక్షాలు పనిగట్టుకుని విమర్శిస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వ అప్పులు, బకాయిలను తీర్చేందుకు తన ప్రభుత్వం రూ.2.20 లక్షల కోట్లు చెల్లించిందని, ఆ అప్పులే లేకుంటే ఈ మొత్తం ప్రజా సంక్షేమానికి ఖర్చు చేసేవాళ్లమని అన్నారు. దక్షిణ కొరియాను ఆదర్శంగా తీసుకుని యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్%-%బెంగళూరు డిఫెన్స్ కారిడార్‌లో పెట్టుబడుల కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అమరావతితో ప్రత్యేక గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు, రైలు కారిడార్‌తోపాటు అక్కడి పోర్టులతో అనుసంధానం, ఇక్కడ డ్రైపోర్టుల నిర్మాణానికి కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నట్లు వివరించారు.

**ఘనంగా వేడుకలు...**

గోల్కొండ కోటలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. సీఎం ఉదయం 10 గంటలకు కోట వద్దకు చేరుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ప్రసంగం అనంతరం పోలీసు సేవా పతకాలను ప్రదానం చేశారు. గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా అందించారు. ఈ సందర్భంగా కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కాగా, కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భారీగా ప్రజలు రావటంతో గోల్కొండ కోట ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# దుస్సాహసానికి దిగారో గుణపాఠం తప్పదు

ప్రధాని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతినుద్దేశించి ఏకంగా 103 నిమిషాల పాటు ప్రసంగించారు. గతేడాది 98 నిమిషాలు ప్రసంగించిన స్వీయ రికార్డును అధిగమించారు. అంతేగాక ఎర్రకోట నుంచి వరుసగా 12 వసారి పంద్రాగస్టు ప్రసంగం చేయడం ద్వారా ఇందిరాగాంధీ రికార్డు (11)ను అధిగమించారు. వరుసగా 17సార్లు పంద్రాగస్టు ప్రసంగాలు చేసిన తొలి ప్రధాని నెహ్రూ తర్వాత రెండోస్థానంలో నిలిచారు. అన్ని రంగాల్లోనూ ఆత్మ నిర్భరత తాలూకు ఆవశ్యకతను మోదీ తన ప్రసంగంలో పదేపదే నొక్కిచెప్పారు. సెమీ కండక్టర్లు మొదలుకుని కీలక ఖనిజాలు, అణు ఇంధనం దాకా అన్నింట్లోనూ స్వయంసమృద్ధి సాధించిన నాడే దేశం నిజమైన అభివృద్ధి దిశగా దూసుకెళుతుందని స్పష్టం చేశారు. తన వికసిత్ భారత్ కలలను సవివరంగా దేశ ప్రజల ముందుంచారు. కాంగ్రెస్‌తో పాటు విపక్షాలన్నీ అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నాయంటూ తూర్పారబట్టారు. అర్థం లేని డిమాండ్లతో పార్లమెంటును నిత్యం స్తంభింపజేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. కీలక పథకాల అమలులో ఇప్పటికైనా కేంద్రంతో కలిసి రావాల్సిందిగా పిలుపునిచ్చారు.

**బలగాలు సత్తా చాటాయి**

"రాజస్తాన్ ఎడారులు మొదలుకుని హిమ శిఖరాలు, సముద్ర తీరం, అత్యంత జనసమ్మర్ధ ప్రాంతాల దాకా ఇంటింటా నేడు త్రివర్ణ స్ఫూర్తి వెల్లివిరుస్తోంది. కానీ గత ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక పర్యాటకులను ఉగ్ర ముష్కరులు పిరికిదెబ్బ తీశారు. పిల్లల కళ్లముందు తండ్రులను పొట్టన పెట్టుకున్నారు. భార్యల సిందూరాన్ని కర్కశంగా తుడిపేశారు. ఆ దారుణాన్ని తలచుకుని జాతి యావత్తూ క్రోధావేశాలతో ఆక్రోశించింది. అందుకు ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో మన సైనిక బలగాలు పూర్తిస్థాయిలో సత్తా చాటాయి" అన్నారు.

**శ్రీకృష్ణుడే స్ఫూర్తిగా మిషన్ సుదర్శన చక్ర**

దేశ భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా 'మిషన్ సుదర్శన్ చక్ర' పేరుతో 2035 నాటికి అత్యంత శక్తిమంతమైన సరికొత్త రక్షణ వ్యవస్థ ఏర్పాటును ప్రధాని మోదీ ప్రకటించారు. దీనిద్వారా దేశ భద్రతా ఛత్రాన్ని మరింతగా విస్తరించి, బలోపేతం చేసి ఆధునీకరిస్తామని పేర్కొన్నారు. "శనివారం శ్రీకృష్ణుని జన్మదినం. కచ్చితత్వంతో పని పూర్తి చేయడం, ఆ వెంటనే కృష్ణున్ని చేరుకోవడం సుదర్శన చక్రం ప్రత్యేకత. దాని స్ఫూర్తితో రూపొందే పూర్తి దేశీయ భద్రతా వ్యవస్థ కూడా అలాగే అత్యాధునికంగా రూపుదిద్దుకుంటుంది" అన్నారు. యాంటీ బాలిస్టిక్ మిసైల్ సిస్టం వంటివాటితో ఇది ఇజ్రాయెల్ ఐరన్‌డోమ్ తరహాలో పని చేస్తుందన్నది నిపుణుల అంచనా.

**'సింధూ' ఇక భారత సొత్తే!**

"మన నేలపై పుట్టి పారే నదులు శత్రు దేశపు పొలాలను తడుపుతున్నాయి. మన రైతులు దాహార్తితో అల్లాడుతున్నారు. సింధూ ఒప్పందం 70 ఏళ్లుగా వారికి చేసిన నష్టం మాటలకందనిది. అది ఎంతటి ఏకపక్ష ఒప్పందమో ఇప్పుడు దేశవాసులందరికీ తెలిసొచ్చింది. దీన్నిక సహించేది లేదు. ఆ ఒప్పందానికి నూకలు చెల్లినట్టే. సింధూ జలాలన్నీ ఇక పూర్తిగా మన రైతులవే. టారిఫ్‌లతో మన రైతులు, మత్స్యకారులతో సహా ఎవరూ నష్టపోకుండా అండగా నిలుస్తా".

**అక్రమ వలసలు... అతి పెద్ద కుట్ర! హై పవర్ మిషన్‌తో అడ్డుకట్ట**

అక్రమ వలసలు దేశానికి తలనొప్పిగా మారాయని మోదీ ఆవేదన వెలిబుచ్చారు. "ఇది పక్కా పథకం ప్రకారం కొందరు పన్నిన కుట్ర. ఉద్దేశపూర్వకంగా చొరబాట్లను ప్రోత్సహిస్తూ పెను సంక్షోభానికి బీజం వేస్తున్నారు. దేశంలో జనాభా సమతౌల్యాన్నే దెబ్బతీయజూస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో ఇది జాతీయ భద్రత పాలిట పెను ప్రమాదంగా పరిణమిస్తోంది. మన ఐక్యతకు, ప్రగతికి గొడ్డలిపెట్టుగా మారుతోంది. సామాజిక ఉద్రిక్తతల బీజాలు నాటుతోంది. చొరబాటుదార్లు అమాయక గిరిపుత్రులను మోగిస్తున్నారు. వారి అటవీ భూములను కాజేస్తున్నారు. ఈ ఘోరాలను ఇకపై సహించే ప్రసక్తే లేదు. అక్రమ చొరబాట్లకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నతస్థాయి డెమోగ్రాఫిక్ మిషన్‌కు రూపకల్పన చేస్తున్నాం" అని ప్రకటించారు.

**నారీ శక్తికి సలాం**

"స్త్రీ శక్తి ప్రతి రంగంలోనూ సత్తా చాటుతోంది. స్టార్టప్‌లు, క్రీడలు, సైన్యం మొదలుకుని అంతరిక్షం దాకా ప్రతి రంగంలోనూ దేశ సామాజిక, ఆర్థిక ప్రగతిలో కీలక చోదక శక్తిగా నిలుస్తోంది. నేషనల్ డిఫెన్స్ అకాడెమీ (ఎన్‌డీఏ) నుంచి తాజాగా తొలి బ్యాచ్ మహిళా కేడెట్లు విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న చరిత్రాత్మక క్షణాలను తలచుకుని జాతి యావత్తూ గర్వంతో ఉప్పొంగిపోయింది. లక్‌పతీ దీదీ పథకంతో కోట్లాది మంది మహిళలు స్వయంసమృద్ధి సాధించారు".

**స్వదేశీ సత్తా చాటుదాం-ఆ కలను నిజం చేయండి.. యువతకు మోదీ సవాలు**

వందేళ్ల పై చిలుకు దాస్యం మనలను నిరుపేదలుగా, పరాధీనులుగా మార్చిందని మోదీ ఆవేదన వెలిబుచ్చారు. నేటికీ ఏ జాతి ఆత్మ గౌరవానికైనా ఆత్మ నిర్భరతే అతి పెద్ద తార్కాణమని నొక్కిచెప్పారు. స్వయం సమృద్ధ భారతే వికసిత భారత్‌కు పునాది అని స్పష్టం చేశారు. "ఇది ఎగుమతులు, దిగుమతులు, కరెన్సీలకే పరిమితం కారాదు. మేడిన్ ఇండియా ఆయుధాల తాలూకు గొప్పదనాన్ని ఆపరేషన్ సిందూర్ ద్వారా ప్రపంచమంతటికీ ఘనంగా చాటాం. శత్రు లక్ష్యాలను రెప్పపాటులో తుత్తునియలు చేశాం. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించకపోతే ఇది సాధ్యపడేదా?" అని ప్రశ్నించారు. "ప్రతి ఒక్కరమూ భారత్‌లో, మన తోటివారు చెమటోడ్చి తయారు చేసిన వస్తువులనే వాడతామని ప్రతినబూనుదాం. ఇతరులూ వాడేలా చేద్దాం. 'స్వదేశీ వస్తువులే అమ్ముతాం' అంటూ ప్రతి చిరు వ్యాపారీ, దుకాణదారూ బోర్డు పెట్టాలి.

ప్రతి రంగంలోనూ దేశీయ తయారీ వస్తువులే ఉండాలని, వాటిని ప్రపంచ దేశాలన్నింటికీ ఎగుమతి చేసే స్థాయికి చేరాలి" అని ఆకాంక్షించారు. "దేశీయ జెట్ ఇంజన్లు, యుద్ధవిమానాలు మొదలుకుని సోషల్ మీడియా వేదికల దాకా తిరుగులేని రీతిలో డిజైన్ చేయాలి. మన యువతకు, ఇన్నోవేటర్లకు, సైంటిస్టులకు, ఇంజనీర్లకు, ప్రొఫెషనల్స్‌కు ఇదే నా సవాలు" అని పేర్కొన్నారు. తద్వారా దేశాన్ని బలోపతంగా, స్వయంసమృద్ధంగా తీర్చిదిద్దడంలో పాలుపంచుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. "అంతరిక్ష రంగంలోనూ ఆత్మ నిర్భరత అత్యవసరం. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో అడుగు పెట్టిన తొలి భారతీయునిగా రికార్డు నెలకొల్పిన వాయుసేన గ్రూప్‌కెప్టెన్ శుభాన్షు శుక్లాను చూసి జాతి యావత్తూ పొంగిపోతోంది. తొలి దేశీయ మానవసహిత అంతరిక్ష గగన్‌యాన్‌కు త్వరలో శ్రీకారం చుట్టనున్నాం. అంతేకాదు, సొంత అంతరిక్ష కేంద్రాన్నీ నిర్మించుకోనున్నాం" అని చెప్పారు.

**అతి పెద్ద సేవాసంస్థ ఆరెస్సెస్**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ఆవిర్భావానికి వందేళ్లవుతున్న సందర్భంగా మోదీ అభినందనలు తెలిపా రు. దాన్ని ప్రపంచంలోకెల్లా అతి పెద్ద స్వచ్ఛంద సంస్థగా అభివర్ణించారు. "దేశానికే గర్వకారణమైన ప్రస్థానం ఆరెస్సెస్‌ది. అంకితభావంతో దేశానికి సేవ చేస్తున్న ఆరెస్సెస్ కార్యకర్తలందరికీ నా సెల్యూట్. కోట్లాది మంది ప్రజలు, సాధుసంతులు, సైంటిస్టులు, టీచర్లు, రైతులు, సైనికులు, శ్రామికులు, వ్యక్తులు, సంస్థల మొక్కవోని ప్రయత్నాల ఫలస్వరూపంగా ఆరెస్సెస్ ఎదిగింది. వ్యక్తి, జాతి నిర్మాణానికి, దేశ సంక్షేమానికి వందేళ్లుగా వారంతా తిరుగులేని త్యాగాలు చేస్తూ వస్తున్నారు. ఆ స్వయం సేవకులదరినీ ఎర్రకోట వేదికగా సగౌరవంగా గుర్తుచేసుకుంటున్నా" అన్నారు.

**తగ్గనున్న జీఎస్టీ శ్లాబులు-దివాలీ డబుల్ బొనాంజా**

"త్వరలో భారీస్థాయిలో సరికొత్త జీఎస్టీ సంస్కరణలు తేనున్నాం. జీఎస్టీ శ్లాబులను బాగా తగ్గించనున్నాం. తద్వారా పౌరులపై పన్ను భారం గణనీయంగా తగ్గుతుంది. ఈ దీపావళికి వారికిది కేంద్రం తరఫున డబుల్ బొనాంజా. వార్షిక వ్యక్తిగత ఆదాయ పన్ను చట్టాలను కూడా సరళీకరించాం".

**యువత కోసం... రూ.లక్ష కోట్లు**

"దేశ యువత కోసం రూ.లక్ష కోట్లతో 'ప్రధాన్‌మంత్రీ వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' పేరుతో కొత్త పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నాం. దీనికింద ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందే యువతీ యువకులందరికీ రూ.15 వేలు అందజేయనున్నాం. యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు అందించే కంపెనీలకు ప్రోత్సహకాలు అందుతా యి. ఈ పథకం ద్వారా కనీసం 3.5 కోట్ల మంది యువతకు ఉపాధి కల్పిస్తాం".

**కీలక ఖనిజాలపై దృష్టి**

"ఇది టెక్నాలజీ ఆధారిత శతాబ్ది. దాన్ని అందిపుచ్చుకున్న దేశాలే అభివృద్ధిలో దూసుకెళ్లాయన్నది చరిత్ర చెబుతున్న సత్యం. గత ప్రభుత్వాలను విమర్శించడం నా లక్ష్యం కాదు. కానీ మన దేశంలో సెమీ కండక్టర్ల తయారీకి సంబంధించిన ఫైళ్లు కదలడం 60 ఏళ్ల కిందే మొదలైంది. కానీ ఏళ్లు గడిచినా ఎక్కడి గొంగళి అక్కడే! అలా మనం అతి విలువైన 50 ఏళ్లను కోల్పోతే మిగతా దేశాలు ఆ రంగంలో దూసుకెళ్లాయి. మేం అధికారంలోకి వచ్చాక సెమీ కండక్టర్ల తయారీకి పెద్దపీట వేస్తున్నాం. ఇక కీలక ఖనిజాల అవసరాన్ని నేడు ప్రపంచ దేశాలన్నీ గుర్తించాయి. ఈ రంగంలోనూ స్వయం సమృద్ధి సాధించడం అత్యంత కీలకం. పరిశ్రమలు, ఇంధనం, రక్షణ, టెక్నాలజీ... ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా కీలక ఖనిజాలే ప్రాణావసరంగా మారిన పరిస్థితి! ఈ అవసరాలను పూర్తిస్థాయిలో దేశీయంగానే తీర్చుకునేందుకు నేషనల్ క్రిటికల్ మిషన్‌కు శ్రీకారం చుట్టాం. దేశవ్యాప్తంగా ఏకంగా 1,200 చోట్ల కీలక ఖనిజాల అన్వేషణకు తెర తీశాం".

**పదింతలకు 'అణు' పాటవం**

"దేశవ్యాప్తంగా 10 కొత్త అణు రియాక్టర్లను శరవేగంగా నిర్మిస్తున్నట్టు మోదీ వెల్లడించారు. దేశ అణు ఇంధన సామర్థ్యాన్ని 2047 నాటికి పదింతలు పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రకటించారు".

# తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయింది

రుద్దపడిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఢిల్లీ కిరాయి పాలన మొదలైందని, ఢిల్లీ పార్టీల పెత్తనం తెలంగాణలో నడుస్తుందని మండిపడ్డారు. 51 సార్లు ఢిల్లీకి ముఖ్యమంత్రి అప్ అండ్ డౌన్ చేశారని, ప్రతి చిన్న పనికి కూడా ఢిల్లీ వైపే చూడాల్సిన దుస్థితి ఇప్పుడు తెలంగాణలో ఉందని పేర్కొన్నారు. తెలంగాణ మళ్లీ బానిసత్వంలోకి పోయిందని, తన స్వాతంత్రాన్ని, స్వేచ్ఛను కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలంగాణ భవన్‌లో కెటిఆర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదనాచారి, బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. ఎన్నో కులాలు, ఎన్నో మతాలు, ఎన్నో భాషలు, ఎన్నో రాష్ట్రాలు కలిగి ఉన్న వైవిధ్య భారతానికి స్వాతంత్రం సిద్ధించి 79 ఏళ్లు అవుతున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయులందరికీ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ తరపున బిఆర్ఎస్ తరపున హృదయపూర్వకంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం బలిపీఠం ఎక్కిన వేలాది మంది త్యాగధనులకు, ఆనాటి నాయకత్వానికి వినమ్ర పూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. 14 రాష్ట్రాలతో మొదలైన స్వతంత్ర భారతదేశ ప్రయాణం ఇప్పుడు 28 రాష్ట్రాల వైవిధ్య భారతంగా విలసిల్లుతుందని పేర్కొన్నారు. అతి చిన్న వయసు కలిగిన తెలంగాణ రాష్ట్రం బిఆర్ఎస్ పాలనలో భారతదేశానికే ఆదర్శంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. గాంధీ, నెహ్రూ, అంబేద్కర్ స్ఫూర్తితో కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ పోరాటం జరిపి రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం, తలసరి ఆదాయం, వ్యవసాయ విస్తరణలో అద్భుత విజయాలను సాధించి.. జై జవాన్ జై కిసాన్ అనే నినాదాన్ని కెసిఆర్ నాయకత్వం నిజం చేసిందని అన్నారు. ఎక్కడో 14 స్థానంలో ఉన్న తెలంగాణ 10 ఏళ్లలోనే పంజాబ్, హర్యానాను వెనక్కి నెట్టి ధాన్యం ఉత్పత్తిలో అగ్రభాగాన చేరడానికి రైతును రాజునే చేయాలన్న కెసిఆర్ సంకల్పమే కారణం అని పేర్కొన్నారు. ఐటీ రంగం, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, పల్లె ప్రగతి, పేద వారికి సంక్షేమ కార్యక్రమాలు%ొ%ఇలా ఏ రంగం తీసుకున్న పదేళ్లలో భారత దేశానికే లైట్ హౌజ్‌లాగా తెలంగాణ నిలబడ్డదని చెప్పారు. 20 నెలల కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధ కలుగుతుందని అన్నారు. రైతులు రాజు చేయాలన్న కెసిఆర్ తపన పక్కకు వెళ్లిపోయిందని, స్వాతంత్ర దినోత్సవం వేళ యూరియా కోసం రైతులు చాంతాడంత లైన్లలో చెప్పులు పెట్టి క్యూ కడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మళ్ళీ ఆనాటి పాత కాంగ్రెస్ రోజులను రేవంత్ రెడ్డి తీసుకొచ్చిందని విమర్శించారు. సంక్షేమంలో, వ్యవసాయంలో వెనుకబడిందని, ఐటీ, పరిశ్రమలు తరలిపోతున్నాయని చెప్పారు. దానికి ఢిల్లీ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ కారణం అని ఆరోపించారు. సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలని, ఆత్మగౌరవంతో బతకాలని అన్నారు. కెసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అని వ్యాఖ్యానించారు. కులం, మతం లాంటి ఎన్నో అంశాలు మనల్ని విడదీయవచ్చు%ొ% కానీ మనందరిని కలిపి ఉంచేది భారతీయత ఒక్కటే అని పేర్కొన్నారు.

# కెసిఆర్‌కు కలుసుకున్న కవిత

**ఉన్నత విద్య కోసం అమెరికా వెళుతున్న**

**తన కుమారుడికి ఆశీర్వాదం ఇప్పించిన కవిత**

**నేడు కుమారుడితో కలిసి అమెరికాకు వెళ్లనున్న ఎమ్మెల్సీ**

**సెప్టెంబర్ 1న తిరిగి హైదరాబాద్‌కు**

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత తన తండ్రి, బిఆర్ఎస్ అధ్యక్షుడు కెసిఆర్‌ను కలుసుకున్నారు. ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి నివాసానికి వెళ్లారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత కుటుంబ సభ్యులతో కలిసి కెసిఆర్ వద్దకు వెళ్లారు. శనివారం ఉదయం తన కుమారుడు ఆర్యతో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు కవిత అమెరికాలో ఉండనున్నారు. కవిత తన కుమారుడు ఆర్యను అమెరికాలోని కళాశాలలో గ్రాడ్యుయేషన్‌లో చేర్పించి, సెప్టెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి బంజారాహిల్స్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. కవిత అమెరికా పర్యటనకు ఢిల్లీలోని రౌజ్ అవెన్యూ కోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

# అయ్యా రేవంత్ రెడ్డి పదవులూ మీకే.. పైసలూ మీకేనా?

**::: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం: 'పదవుల్లో మీరే ఉంటరు.. పైసలు మీరే తీసుకుంటరు. నాకు పదవి ఇవ్వకపోయినా నా నియోజకవర్గానికి నిధులు ఇవ్వండి' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం రాత్రి ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ 'పదవి వచ్చేటప్పుడు వస్తుంది. మనను ఎవరూ ఆపలేరు. పదవులు మీకే.. పైసల్ మీకే అని కొన్ని రోజుల కిందట అన్నాను. సీఎం రేవంత్‌రెడ్డిని అన్నానని తెలుసు కదా. మునుగోడు నియోజకవర్గంలో రోడ్లు వేసే కాంట్రాక్టర్లకు నిధులు రావడం లేదు. మంత్రి దగ్గరకి వెళ్లి అడిగినా రాలే. పనిచేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమంటున్నారు. బిల్లులు ఇవ్వడం సీఎం రేవంత్ చేతిలో ఉంది. నాకు అన్యాయం చేసినా పర్వాలేదు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి' అని వ్యాఖ్యానించారు. పదవి అనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని, తనకు పదవి వస్తే మునుగోడు ప్రజలకు మంచి జరుగుతుందని రాజగోపాల్‌రెడ్డి చెప్పారు.

# 118 ఏపీపీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**టీజీఎల్‌పీఆర్బీ చైర్మన్ శ్రీనివాసరావు వెల్లడి**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రాసిక్యూషన్ సర్వీసెస్ విభాగంలో 118 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ (ఏపీపీ) పోస్టుల భర్తీకి తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు (టీజీఎల్‌పీఆర్బీ) శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. మల్టీజోన్%-%1లో 50 పోస్టులు, మల్టీజోన్%-%2లో 68 పోస్టులు భర్తీ చేయనున్నట్టు టీజీఎల్‌పీఆర్బీ డైరెక్టర్ వీవీ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తు తేదీలను తర్వలోనే వెల్లడిస్తామన్నారు. ఎల్ఎల్‌బీ లేదా బీఎల్ డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. తెలంగాణలోని క్రిమినల్ కోర్టుల్లో కనీసం మూడేళ్లు అడ్వొకేట్‌గా పనిచేసిన అనుభవం ఉండాలని సూచించారు. అభ్యర్థులు జూలై 1, 2025 నాటికి 34 ఏళ్లు మించి ఉండకూడదని తెలిపారు. రిజర్వేషన్ల వారీగా మినహాయింపులున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిలో ఐదేళ్ల సడలింపు, దివ్యాంగులకు 10 ఏళ్ల సడలింపు, ఎక్స్ సర్వీస్‌మెన్ (ఇండియన్ ఆర్మీ లేదా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ లేదా ఇండియన్ నేవీలో పనిచేసిన వారికి మాత్రమే) మూడేళ్ల సడలింపు వర్తిస్తుందని వెల్లడించారు. అదనపు వివరాలకు అభ్యర్థులు %ష్షఫ్.స్త్రజూతీఎ.ఱఅ% వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. దరఖాస్తు తేదీలు ప్రకటించిన వెంటనే హెల్ప్‌లైన్‌ను అందుబాటులోకి తెస్తామని శ్రీనివాసరావు తెలిపారు.

# 19 నుంచి కేరళలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు

**– టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య,**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– సీనియర్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కేరళలోని త్రివేంద్రంలో సీనియర్ జర్నలిస్టుల జాతీయ సమావేశాలు జరుగుతాయని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు,ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యులు మామిడి సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తెలిపారు. ఈనెల 19న త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో ప్రారంభమయ్యే ఈ సమావేశాలు 21వ తేదీ సాయంత్రం ముగుస్తాయని,ఈ సమావేశాలను కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభిస్తారని వారు తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా 19వ తేదీన త్రివేంద్రం ప్రెస్ క్లబ్ లో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల సంఘీభావ సమావేశం, అంతర్జాతీయ ఫోటో ప్రదర్శన,20, 21తేదీలలో ప్రతినిధుల సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాలకు చెందిన 250 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా సమావేశాలకు హాజరవుతారని, తెలంగాణ రాష్ట్రం నుంచి తమతో పాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ తరపున 20 మంది సీనియర్ జర్నలిస్టులు ప్రతినిధులుగా పాల్గొంటారని వారు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ వెటరన్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.లక్ష్మణ్ రావు, కోశాధికారి పి.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సీనియర్ జర్నలిస్టులు ఉడయవర్లు, నందిరాజు రాధాకృష్ణ తదితరులు ఈ సమావేశాల్లో ప్రతినిధులుగా పాల్గొంటారని వివరించారు. ప్రత్యేక అతిథులుగా ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఆ రాష్ట్ర మీడియా అకాడమి ఛైర్మన్, ఎంపీలు, ప్రతిపక్ష నేతలు హాజరవుతారని అన్నారు. రెండు రోజుల ప్రతినిధుల సమావేశాల్లో జర్నలిస్టుల జాతీయ పెన్షన్ పథకం,ఆరోగ్య సంరక్షణ, భీమా రక్షణ,జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, రైల్వే రాయితీ పాసుల పునరుద్ధరణ తదితర అంశాలపై చర్చించి పలు తీర్మాణాలతో కూడిన జాతీయ కార్యాచరణను రూపొందిస్తారని అన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో సీనియర్ జర్నలిస్టుల సంఘాన్ని ఏర్పాటు చేసి, అన్ని రాష్ట్రాల భాగస్వామ్యంతో జాతీయ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.



## రాక్ టౌన్ స్కూల్లో 79వ స్వతంత్ర దినోత్సవ సంబరాలు

జూబ్లీహిల్స్ 15 ఆగస్ట్( వాయిస్ టుడే) బోరబండ డివిజన్లోని స్వరాజ్ నగర్ లో రాక్స్ టౌన్ హై స్కూల్ యాజమాన్యం వారు 79 వ.. 15 ఆగస్టు స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమానికి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ క్రైమ్ బ్రాంచ్ అధికారి పి..సాల్మన్ రాజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని.. జాతీయ జెండా ఎగరవేశారు... విద్యార్థులకు ఏ రకంగా విద్యార్థులు నిత్య జీవనము లో మనము విద్యను అభ్యసించ వలయునో మరియు మనిషి యొక్క పరివర్తన ఏరకంగా ఉండాలీ చట్టాన్ని అతిక్రమించకుండా జీవనం సాగించే విధానాన్ని తెలియజేయడం జరిగింది. మరియు హైకోర్టు అడ్వకేట్ సిహెచ్ దేవానులు విచ్చేసి చట్టాన్ని ఏ రకంగా సంరక్షించాలి అనే విధానాన్ని విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేయడం జరిగింది. .ఎవరికి ఏ ఇబ్బందులు ఉన్న నిర్మోమాటంగా తనకు తెలియజేయవలసిందిగా చెప్పడం జరిగింది, మరియు డాక్టర్ రెవరెండ్ మారం ఐజయ్య మరియు బిషప్ జోసఫ్ నాగేశ్వరరావు పాల్గొని విద్యార్థులకు దశ నిర్దేశం చేయడం జరిగింది స్కూల్ యాజమాన్యం వారు హెచ్ ఎం పా పాక్యవతి మరియు కరస్పాండెంట్ ఎన్ విజయకుమార్ అతిథులను సన్మానించడం జరిగింది.. ముఖ్య అతిథులు విద్యార్థులకు స్వీట్స్ చాక్లెట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక కాలనీ పెద్దలు యాదన్న , వసీం ఆమన్ ,మరియు జైశీల్ స్కూల్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో జండా ఆవిష్కరణ చేస్తున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరుల దృశ్యం.

– భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి)



79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉప్పల్‌లోని సర్వే ఆఫ్ ఇండియా వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

– ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిది)



## ఉప్పల్లో ఘనంగా స్వతంత్ర దినోత్సవం

**ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– రామంతాపూర్ మెయిన్ రోడ్డులో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద,రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో,సత్యనగర్,కెసిఆర్ నగర్,శ్రీరామణపురం,చర్చి కాలనీ,దేవేందర్ నగర్ కాలనీలలో జాతీయ జెండాను ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఉప్పల్ నియోజకవర్గం లో ఘనంగా స్వతంత్ర దినోత్సవం వేడుకలను నిర్వహించారు. కాలనీల్లో బస్తి లలో జరిగిన వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి జాతీయ జెండాను ఎగురవేశారు. రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయా కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి జెండాలను ఎగురవేశారు.

## స్వాతంత్ర సమరయోధుల పోరాట బలమే.. అమరవీరుల త్యాగఫలం

బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం
:– ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర్య దినోత్సవమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కాప్రా,ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని భారత జాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు ఇదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్,ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు,కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్,శ్రీవాణి వెంకట్ రావు,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,శ్రీనివాస్ రెడ్డి, పావని రెడ్డి,గంధం నాగేశ్వర్ రావు,అధికారులు,బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నాచారం ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..**

నాచారం ఆగస్ట్ 15(వాయిస్ టుడే):నాచారం డివిజన్ పరిధిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న %దీమీ% అధ్యక్షులు కోటేశ్వరరావు,యూనియన్ సభ్యులు మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన వాయుసేన సర్జంట్ రవి ప్రసాద్ సతీమణిని ఘనంగా సత్కరించిన వాయుసేన అధికారులు

నాచారం ఆగస్ట్ 15(వాయిస్ టుడే):1999 కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన కార్గిల్ సైనికులకి మేమున్నామంటూ కార్గిల్ నుండి 540 మంది వీరమరణం పొందిన వారిలో మల్లాపూరు కు చెందిన సర్జంట్ పీవీఎన్ రవిప్రసాద్(వాయు సేన) సతీమణి కుటుంబాన్ని ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు ఆమెను ఘనంగా సత్కరించారు. కార్గిల్‌లోని 8 మౌంటెన్ హెడ్‌క్వార్టర్స్‌కి చెందిన ప్రతినిధులు వచ్చి, రవిప్రసాద్ కుటుంబానికి ప్రశంసా పత్రం, మెమెంటో అందజేశారు. అనంతరం రవిప్రసాద్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబేదార్ మారుతి, హావల్దార్ రమేష్ రెడ్డి, జి.మారుతి మాట్లాడుతూ.. ఫరెవర్ ఇన్ ఆపరేషన్స్” అనే మారుపేరుతో పిలువబడే 8 మౌంటైన్ డివిజన్, యుద్ధం మరియు శాంతి సమయంలో ప్రతి సవాలుతో కూడిన పనిని విజయవంతంగా నిర్వర్తించడం ద్వారా దేశాన్ని గర్వించేలా చేసిందన్నారు. కార్గిల్ యుద్ధంలో అమరవీరులైన అధికారులు, సర్దార్ సాహిబన్, సైనికుల త్యాగం, ధైర్యానికి నివాళులు అర్పించడంలో 8 మౌంటైన్ డివిజన్ ఎల్లప్పుడూ గర్వంగా భావిస్తుందన్నారు. ఈ క్రమంలో, గత సంవత్సరం రజతోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లడానికి, 2025 సంవత్సరంలో కార్గిల్ యుద్ధంలో విజయం సాధించిన సందర్భంగా, వ్యక్తి జ్ఞాపకార్థం, గౌరవార్థం 8 మౌంటైన్ డివిజన్ నుంచి అమరవీరుల ఇంటికి బహుమతిని పంపించడం జరిగిందన్నారు. ఇది వారి ధైర్యం, త్యాగానికి చిహ్నం. అలాగే జ్ఞాపకాలను మీతో సజీవంగా ఉంచాలని మేము కోరుకుంతున్నామని తెలిపారు.దేశం కోసం తమ కుటుంబ%శీ% త్యాగం చేసిన మీకు, మీ కుటుంబానికి మేము ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. మీ ప్రియమైన వ్యక్తి జ్ఞాపకార్థం మేము ఎల్లప్పుడూ మీతో నిలుస్తాము. వారి శౌర్యం, ధైర్యం మరియు త్యాగాల వారసత్వాన్ని రాబోయే తరాలకు ముందుకు తీసుకెళ్లడం కూడా మేము కొనసాగిస్తామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు జగదీష్ తదితరులు.




## ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన పులిగారి గోవర్ధన్ రెడ్డి. స్వర్ణలత**

కావాడిగుడ ఆగస్ట్ 15. ఇంగ్లీష్ యూనియన్ హై స్కూల్ ఆవరణలో ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా పాల్గొని పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పులిగారి గోవర్ధన్ రెడ్డి అధ్యక్షులు ప్రిన్సిపాల్ స్వర్ణలత విద్యార్థులు సభ్యులు మరియు టీచర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ మేయర్

నాచారం ఆగస్ట్15(వాయిస్ టుడే):79వ భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలందరూ ఘనంగా నిర్వహించారు. వాడవాడలా త్రివర్ణ పతాకాలని ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. వేడుకల్లో భాగంగా తార్నాక చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండా చంద్రారెడ్డి, సికింద్రాబాద్ కన్వర్ నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, వేణు యాదవ్, ఆర్ఎస్ఎస్ శ్రీను, గణేష్ ముదిరాజ్, వీరన్న, వెంకట చారి, చరణ్, లడ్డు, కృష్ణ, శ్రీను, బిక్షపతి యాదవ్, సంపత్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం, 16 ఆగష్టు 2025



## ఎంతోమంది త్యాగదనుల పోరాట ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవ సంబరాలు

### – మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– ఎంతోమంది త్యాగదనుల పోరాట ఫలితమే..నేటి స్వాతంత్ర దినోత్సవ సంబరాలని, ఈ కార్యక్రమాన్ని ప్రతి వీధులలో ఒక పండుగ వాతావరణంగా ప్రతి ఒక్కరు జరుపుకోవడం ఆనందదాయకముని మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి అన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఏసిపి చక్రపాణి ముఖ్య అతిథులుగా విచ్చేసి జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రం కోసం ఎంతోమంది త్యాగాలు,తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాత్రింబగళ్లు కృషిచేసి మన భారతదేశానికి స్వాతంత్రాన్ని సాధించుకోవడం గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు,ఉప్పల్ ఇన్స్పెక్టర్ భాస్కర్, డి ఐ రామలింగారెడ్డి, ఎస్సై చిరంజీవి,ఉప్పల్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్ష,కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి,నరోత్తమ రెడ్డి సభ్యులు కిషోర్,మండవ శ్రీశైలం, చంద్రమోహన్,కంచు శ్రీనివాస్,తిరుపతి రెడ్డి, శివాజీ,మహేందర్ రెడ్డి,శ్రీనివాస్, సాగర్,రాజు,అనుదీప్,శ్రవణ్ యాదవ్ పాల్గొన్నారు.




## ఉప్పల్ డివిజన్లో స్వతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):– స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఉప్పల్ డివిజన్లో పలు కాలనీలలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ డివిజన్ ప్రాంతంలోని వార్డ్ ఆఫీస్ భరత్ నగర్,భరత్ నగర్ మాల్ మైసమ్మ టెంపుల్,కచ్చేరి స్కూల్ కుమ్మరి బస్తి,గణేష్ నగర్ చర్చ్,భరత్ నగర్ ఫేస్ 2,శేష సాయి నగర్,మల్లికార్జున్ నగర్ ,సౌత్ స్వరూప్ నగర్, డీసీఎం అడ్డ నల్లచెరువు కట్ట,వెంకటేశ్వర కాలనీ నల్ల పోచమ్మ గుడి,శాంతినగర్ కమిటీ హాల్,సత్యా నగర్ కమ్యూనిటీ హాల్,సాయిరాం కాలనీ కమ్యూనిటీ హాల్,సాయిబాబా కాలనీ,న్యూ విజయపురి కాలనీ, విజయపురి కాలనీ,హనుమ సాయి నగర్లలో కార్పొరేటర్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.



## కార్మికులతో కలిసి జాతీయ జెండాను ఎగరేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 15( వాయిస్ టుడే): 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కుత్బుల్లాపూర్ కూకట్ పల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించడం జరిగింది..కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, పాల్గొనడం జరిగింది.. మరియు పలు కంపెనీలలో, గాజుల రామారాం లో అడ్డ మీద, అలాగే బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు రవి కార్యాలయంలో, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది... ఈ సమావేశంలో రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ..దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఎందరో మహానుభావులు త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో కార్మికులు మహిళా కార్మికురాలు రామారాం అడ్డమీది కార్మికులు, రవి బృందం, అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంగ్లేయుల నిరంకుశ పాలనను ఎదిరించి.. భారతజాతి స్వేచ్ఛా రోజే...ఈ 15 ఆగస్టు..పండుగ

### - తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– 79వ, భారత స్వాతంత్ర్య దినోత్సవము సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ముఖ్య అతిథి హోదాలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ప్రియమైన స్వాతంత్ర్య సమర యోధులకు, అమర వీరుల కుటుంబాలకు, జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా న్యాయమూర్తులకు, అధికారులకు, అనధికారులకు, కర్షక, కార్మిక, పాత్రికేయులకు, విద్యార్థినీ విద్యార్థులకు 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రపంచ చరిత్రలో ఆగష్టు,15 కు విశిష్టస్థానం ఉంది. రెండు వందల సంవత్సరాల పాటు ఆంగ్లేయుల నిరంకుశ పాలనలో ఉన్న మన జాతి స్వేఛ్ఛా వాయువులను పీల్చిన రోజు ఈరోజు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా, తర్వాత తరం వారైనా బానిస బ్రతుకులు అనుభవించకుండా స్వతంత్రజీవితాన్ని అనుభవించాలనే మహాశయంతో స్వాతంత్ర్య పోరాటం లో ఎందరో మహానుభావులు సమిధలైనారు. ఈ పవిత్రమైన రోజున ఆ త్యాగధనుల%శీ%దరికి నా జోహార్లు అర్పిస్తున్నాను. అట్టి మహనీయుల ఆదర్శాల స్ఫూర్తితో వారి అడుగు జాడలలో పయనిస్తూ పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిజ%శీ% చేయాలని కోరుతున్నానన్నారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ%శీ% కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను.

ఆడబిడ్డలకు అండదండలు, ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుంది. అందుకే, రాష్ట్రంలో కోటిమంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు.ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6790 కోట్లు ఆదా అయ్యిందన్నారు. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం,అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చిందని,ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం, 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా,ఇందిరమ్మ ఇళ్ళు, మహిళలతో విద్యుత్ ప్లాంట్లు, మహిళలు పెట్రోలు బంకుల నిర్వహణ,మహిళాశక్తి క్యాంటీన్లు మొదలగు కార్యక్రమాలతో మహిళలకు అండదండలు అందిస్తున్నాము.మహా లక్ష్మి పథకం ద్వారా జిల్లాలో ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, ఎల్పిజి సబ్సిడీపై వంట గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకు, గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు విద్యుత్ సరఫరా జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది. ఈ పథకాల ద్వారా జిల్లాలో మహిళలకు 217 కోట్ల రూపాయల లబ్ది చేకూర్చనైనది.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం,తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నామని,గ్రీన్ ఛానెల్ లో నిధులు విడుదల చేస్తున్నాం. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నామని, జిల్లాలోని 5 నియోజికవర్గాలలో 9 వేల 398 లబ్దిదారులకు ఇందిరమ్మ



ఇళ్ళు మంజూరు చేయగా, వీటిలో 7 వేల 542 మంది లబ్దిదారులు ముగ్గులు పోసుకొని ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించామన్నారు.ఇట్టి ఇండ్లకు నిర్మాణ దశను బట్టి 47 కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో జమ చేశాం.

నిరుపేదలకు సన్నబియ్యం మరియు నూతన రేషన్ కార్డుల మంజూరు,70 ఏళ్లుగా పిడిఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డు... ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక. ఒక భరోసా...భావోద్వేగం. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోందనీ,మన జిల్లాలో నూతన రేషన్ కార్డుల మంజూరి ప్రక్రియ జరుగుచున్నది, జిల్లాలో 23 వేల 367 నూతన కార్డులు ఇవ్వడం జరిగింది. దీని ద్వారా 71 వేల 530 మందికి లబ్ది చేకూర్చనైనది. గతంలో ఉన్న రేషన్ కార్డులలో అదనముగా 63 వేల 965 మంది సభ్యులను చేర్చడం జరిగిందన్నారు.

వ్యవసాయ శాఖ:గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించామని, రైతు నేస్తం కార్యక్రమము ద్వారా రాష్ట్రము లోని అన్ని రైతు వేదికల ద్వారా శాస్త్రవేత్తల సలహాలను, సూచనలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇవ్వడం ప్రారంభించాము. రైతుభరోసా పథకం క్రింద ఎకరానికి 12,000 రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నాం. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించామని,ఈ ఆర్థిక సంవత్సర%శీ%లో 2 లక్షల 33 వేల 418 మంది రైతులకు 306 కోట్ల 47 లక్షల రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడము జరిగిందన్నారు. జిల్లాలో "రైతు బీమా" పథకం క్రింద 1 లక్షా 36 వేల మంది నమోదు అయినారు. ఇందులో మరణించిన 588 మంది రైతుల కుటుంబాలకు 29 కోట్ల 40 లక్షల రూపాయలు బీమా నగదు జమ చేయడం జరిగిందన్నారు.రెవెన్యూ శాఖలోభూసమస్యల పరిష్కారం కొరకు భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చాము. జిల్లాలోని 17 మండలాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాము. జిల్లాలో 1 వేయి 775 సమస్యలను పరిష్కారం చేయదగినవిగా గుర్తించి, ఇందులో 1 వేయి 200 సమస్యలను పరిష్కారించాము. ఇతర సమస్యల పరిష్కార ప్రక్రియ కొనసాగుచున్నదని, ఈ సంవత్సరములో కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకం ద్వారా 3 వేల 520 మంది లబ్దిదారులకు 35 కోట్ల 26 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందచేశామన్నారు. గంధమల్ల జలాశయం:జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయిన గంధమల్ల జలాశయ%శీ% నిర్మాణము కొరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసినారు. ఇట్టి జలాశయ నిర్మాణము 1.41 %టీజ% ల నీటి సామర్థ్యంతో 358 కోట్ల 16 లక్షల రూపాయలతో ఒప్పందం చేయడం జరిగింది. ఇట్టి జలాశయ%శీ% భూ సేకరణ పనులు పురోగతిలో ఉన్నవని,ఈ ప్రాజెక్ట్ క్రింద ఆలేరు నియోజకవర్గంలో 56 వేల ఎకరాల ఆయకట్టు మరియు 50 చెరువులను నింపడానికి వీలవుతుందని, భునియాదిగాని, పిల్లాయిపల్లి,ధర్మారెడ్డి కాలువలు:

భునియాదిగాని కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 195 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువ ద్వారా 14 వేల 575 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధిలోకి వస్తుంది మరియు చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుంది. భూసేకరణ వివిధ దశలలో ఉన్నదన్నారు.పిల్లాయిపల్లి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 58 కోట్ల 30 లక్షల రూపాయలతో ఒప్పందం జరిగింది. ఈ కాలువల యొక్క పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 16 వేల 525 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుందని,సుమారు 84 చెరువుల క్రింద 6 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని, ధర్మారెడ్డి కాలువ నిర్మాణము పూర్తి చేయుటకు 84 కోట్ల రూపాయలతో ఒప్పందం జరిగింది, పనులు పురోగతిలో ఉన్నవి ఈ కాలువ ద్వారా 12 వేల 661 ఎకరాల నూతన ఆయకట్టు అభివృద్ధి లోకి వస్తుంది మరియు 5 వేల 126 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. అదేవిధంగా అన్ని కుల సంఘాలకు రుణ సౌకర్యాలు కల్పించి ఆర్థికంగా వారిని ఆదుకున్నమన్నారు. మున్సిపాలిటీ లకు, జిల్లాలోని గ్రామపంచాయతీలకు అధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేసిందన్నారు.సంక్షేమ వసతి గృహాలు:ప్రభుత్వ వసతి గృహాలలో నివశిస్తున్న బాల బాలికలకు డైట్ ఛార్జీలు 40 % కాస్మోటిక్ ఛార్జీలు 200 % పెంచడం జరిగింది. జిల్లాలో 95 ప్రభుత్వ వసతి గృహాలలో జిల్లా స్థాయి అధికారులు దత్తత తీసుకొని ప్రతి నెల వసతి గృహాలలో వినూత్నముగా నిద్ర చేయడం,వసతి గృహాలలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని ఈ విద్యా సంవత్సరం నూతన నమోదు గణనీయంగా పెరిగి 5 వేల 800 మంది పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరడం జరిగిందని,వైద్య మరియు ఆరోగ్య శాఖ:27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశామన్నారు.ఆరోగ్య మహిళా క్లినిక్స్ ద్వారా 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు ఇప్పటి వరకు 50 వేల 614 మందికి సేవలు అందించామన్నారు.

## జాతీయ పతాకాలను ఆవిష్కరించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.

కుత్బుల్లాపూర్ ఆగస్టు 15 ( వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బీరప్ప నగర్, ఆయోధ్యా నగర్, రాఘవేంద్ర కాలనీ, %+=% మయూరా అపార్ట్మెంట్ (గాయత్రి నగర్), ఫస్ట్ ఎవెన్యూ కాలనీ, వెంకన్న హిల్స్, శ్రీరామ్ నగర్ కాలనీ (గాయత్రి నగర్), కుత్బుల్లాపూర్ గ్రామం, జీడిమెట్ల గ్రామం, వేణుగోపాల స్వామి హై స్కూల్ (ప్రశాంత్ నగర్),శ్రీని ఎంక్లేవ్, శ్రీనివాస్ నగర్,స్కోలా కిడ్స్ ది డిజిటల్ ప్రీ స్కూల్,భగత్ సింగ్ నగర్, ఎం.ఎన్. రెడ్డి నగర్, నియో స్కాలర్స్ ప్రీ స్కూల్ (గోదావరి హోమ్స్),ఎం.ఎన్ రెడ్డి నగర్(హనుమాన్ టెంపుల్) ల లో జాతీయ పతాకాలను ఆవిష్కరించిన బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.





## ఘనంగా భాగ్యరథి డిగ్రీ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కత్బుల్లాపూర్ ఆగస్టు 15( వాయిస్ టుడే): భాగ్యరథి విద్యాసంస్థల ప్రాంగణంలో స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహంగా జరిగింది. ప్రధాన అతిథిగా ఆకుల సతీష్ ( సామాజిక కార్యకర్త ), నేవలి వెంకట్ రెడ్డి (చైర్మన్, భాగ్యరథి ఇన్స్టిట్యూషన్స్) , అకడమిక్ డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్, ప్రిన్సిపాల్ భాగ్యరథి డిగ్రీ కాలేజీ నవీన్ రాజ్ కారింగుల పతాకావిష్కరణ చేశారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఆకుల సతీష్: "దేశభక్తి అనేది కేవలం ఒక రోజుకే పరిమితం కాదు, అది ప్రతిరోజూ మనలో ఉండాలి. చదువుతో పాటు క్రమశిక్షణ, విలువలు పెంపొందించుకోవాలి" అని విద్యార్థులను ప్రోత్సహించారు. నెవలి వెంకట్ రెడ్డి: "సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలు కూడా సమానంగా పెంపొందించుకోండి. ఈ రెండూ కలిసే మీ భవిష్యత్తు బలపడుతుంది" అన్నారు. నల్ల జై శంకర్ గౌడ్: "జీవితంలో లక్ష్యం పెట్టుకొని కృషి చేస్తే ఎలాంటి అడ్డంకులైనా అధిగమించవచ్చు. కాలేజీ ఇచ్చే అవకాశాలను పూర్తిగా వినియోగించుకోండి" అని సూచించారు. ప్రిన్సిపాల్ నవీన్ రాజ్ కరింగుల: కళాశాల అంతర్గత సాంస్కృతిక, విద్యా, క్రమశిక్షణ, సాహిత్య కమిటీల ప్రతినిధులను ప్రకటించి, "మీరు ఎన్నుకోబడిన ప్రతినిధులు కాబట్టి కళాశాల సాఫీగా నడవడానికి, మంచి కార్యక్రమాలు జరుగడానికి బాధ్యతగా వ్యవహరించండి" అని ఉత్సాహపరిచారు.



## బాచుపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 15( వాయిస్ టుడే): 79 వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ " సమరయోధుల పోరాట బలం.. అమర వీరుల త్యాగఫలం బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం..మన స్వాతంత్ర్య దినోత్సవం..సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని..భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు అని స్మరించుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ వాసులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు సందర్భంగా సీ.కే.నాయుడు స్మారక బాడ్మింటన్ టోర్నమెంట్స్ ప్రారంభించిన వద్దిరాజు రవిచంద్ర

క్రీడలలో మన దేశం బాగా వెనుకబడి ఉందని,ఒలింపిక్స్, అంతర్జాతీయ పోటీలలో పెద్ద గా పతకాలు రావడం లేదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణ రాష్ట్రం కంటే చిన్నగా,జనాభా తక్కువగా ఉన్న దేశాలు కూడా గొప్పగా పతకాలు సాధిస్తున్నాయన్నారు. క్రీడలు, క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం నుంచి మరింత ప్రోత్సాహం లభించకపోవడమే ఇందుకు ప్రధాన కారణమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ లో పంద్రాగస్టు సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన సీ.కే.నాయుడు స్మారక బాడ్మింటన్ టోర్నమెంట్స్ ప్రారంభోత్సవానికి ఎంపీ రవిచంద్ర విశిష్ఠ అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్నూరుకాపు ప్రముఖులు గాలి అనిల్,తూడి ప్రవీణ్ లతో కలిసి ఎంపీ రవిచంద్ర బాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు.అమీన్ పూర్ సత్య స్పోర్ట్స్ సెంటరులో నెలకొన్న స్కైలైన్ అకాడమీలో (రంకిరెడ్డి విశ్వనాథం క్రీడా ప్రాంగణంలో) రవిచంద్ర,అనిల్, ప్రవీణ్ తదితర ప్రముఖులు బాడ్మింటన్ ఆడి రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 55 లక్షల కోట్ల వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి,అందులో క్రీడలకు కేవలం 2161 కోట్లు మాత్రమే కేటాయించడం, తెలంగాణకు 17 కోట్లు ఇవ్వడాన్ని ప్రస్తావించారు.కేంద్ర ప్రభుత్వం క్రీడలకు అంతగా ప్రాధాన్యతని వ్వడంలేదని చెప్పడానికి ఇంతకంటే పెద్ద ఉదాహరణ అవసరం లేదని నాలుగు రోజుల కిందటే రాజ్యసభలో తాను చెప్పడం జరిగిందన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు క్రీడలకు బాగా




ప్రాధాన్యతనిచ్చారని, క్రీడాకారులను ప్రోత్సహించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ప్రముఖ బాడ్మింటన్ క్రీడాకారులు గోపీచంద్,గుత్తాజ్వాల,పీ.వీ.సింధు బాడ్మింటన్ అకాడమీలు నెలకొల్పారని ఆయన పేర్కొన్నారు.సిరాజుద్దీన్,నిఖత్ జరీన్,సాధుల మేఘన,ఆకుల శ్రీజ, సాత్విక్ తదితరులు అంతర్జాతీయ వేదికలపై తమ ప్రతిభాపాటాలు చాటి చెబుతూ పతకాలు సాధిస్తున్నారని, సానియా మీర్జా,సైనా నెహ్వాల్ తదితరులు పలు మెడల్స్ సాధించారని ఎంపీ వద్దిరాజు వివరించారు.తన స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి వాలీబాల్ ఆటకు మరింత కీర్తి తీసుకు వచ్చిందని, జాతీయ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించిన వెంకట నారాయణ మా గ్రామానికి చెందిన వారేనని ఆయన చెప్పారు.క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం,ప్రశాంతత లభిస్తుందన్నారు.చదువుతో పాటుగా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని విద్యార్థులు,యువతకు ఎంపీ రవిచంద్ర ఉద్బోధ చేస్తూ,తాము ఎంచుకున్న క్రీడను ప్రతినిత్యం సాధన చేయడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈ పోటీలను నిర్వహిస్తున్న శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం ప్రముఖులను రవిచంద్ర, అనిల్, ప్రవీణ్ లు అభినందించారు.కాపులు,మున్నూరుకాపులు అవసరమైన ప్రతి సందర్భంలో తమ ఐకమత్యాన్ని చాటి చెబుతుండాలని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా టోర్నమెంట్స్ నిర్వాహకులు సత్యనారాయణ, విష్ణుమూర్తి,సత్తి అప్పారావు తదితరులు ఎంపీ రవిచంద్ర,మున్నూరుకాపు ప్రముఖులు అనిల్, ప్రవీణ్ లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు ప్రదానం చేశారు.ఆ తర్వాత అనిల్, ప్రవీణ్, సత్యనారాయణలను ఎంపీ వద్దిరాజు శాలువాలతో సత్కరించారు.పుట్టినరోజు సందర్భంగా స్థానిక నాయకుడు ఏక్బాల్ భాషాకు ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెబుతూ శాలువాతో సన్మానించారు.



## చిన్నక్రాంతి కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సికింద్రాబాద్/మేడిపల్లి, ఆగస్టు 14 (వాయిస్ టుడే ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల చిన్నక్రాంతి కాలనీలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాలని వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అద్యక్షుడు మేడ బాపురాజు జాతీయ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా గౌరవ అధ్యక్షుడు గొరిగే నరసింహ కురుమ, అధ్యక్ష కార్యదర్శులు బాపురాజు, రాజేందర్ రెడ్డి , గౌరవ సలహా దారుడు శ్రీనివాస్, కోశాధికారి శివ కుమార్ లు మాట్లాడుతూ... ఎంతో మంది మహనీయుల ప్రాణ త్యాగం వల్ల స్వతంత్రం సాధించుకున్నామని అన్నారు. మహనీయులను స్మరించుకుంటూ జెండా వందన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రథమ అధ్యక్షుడు బత్తిని శంకర్ గౌడ్,గౌరవ సలహాదారులు రామచందర్,ఉపాధ్యక్షులు,సహాయ, సంయుక్త కార్యదర్శులు, కమిటీ సభ్యులు, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.




## విశ్వబ్రాహ్మణులకు అన్ని పార్టీలు ఎక్కువ సీట్లు కేటాయించాలి

### రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల కేటాయించాలి .....

### కుందారం గణేష్ చారి విజ్ఞప్తి...

సికింద్రాబాద్, ఆగస్టు 15 (వాయిస్ టుడే ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులకు అన్ని పార్టీలు ఎక్కువ సీట్లు కేటాయించాలని బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బీసీ కుల సంఘాల కేంద్ర కార్యాలయం లో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణ సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం 1000 కోట్ల కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. విశ్వబ్రాహ్మణులు లేని ఊరే లేదన్నారు. రాజకీయంగా ఆయా పార్టీలలో తమ ఉనికే లేదన్నారు. అన్ని పార్టీలు రాజకీయంగా ఎక్కువ సీట్లు కేటాయించేలా ఆయా పార్టీ నేతలతో మాట్లాడి ఎక్కువ సీట్లు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీ ఈటెల రాజేందర్ తో మాట్లాడి ఎంపీ నిధుల నుండి విశ్వబ్రాహ్మణుల కోసం భవనం నిర్మించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామచంద్రయ్య, శంకరాచారి, జయరాజ్, బిక్షపతి, చంద్రయ్య, సాయి, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 15 ఘట్కేసర్ : మేడ్చల్ నియోజకవర్గ వర్గం ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లో గల డాక్టర్ ప్రకాష్ రావు నగర్10వ వార్డ్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవమును పురస్కరించుకొని కాలనీ అధ్యక్ష,కార్యదర్శులు,సభ్యుల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది.కాలనీ అధ్యక్షులు,కాళీ సూర్యకాంత్ రెడ్డి మాట్లాడుతూ,స్వాతంత్ర సమరయోధుల పోరాటం వల్ల మన దేశానికి స్వతంత్రం వచ్చిందని దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను సైతం వదిలేసిన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ ముందుకు సాగుదామని అలాగే కాలనిలోని సమస్యలను కలిసికట్టుగా ఉండి పరిష్కరించుకొనే దిశగా ప్రతి ఒక్కరు పాల్గొనాలని అన్నారు.ఇట్టి కార్యమములో 10వ వార్డు కాలనీ ప్రెసిడెంట్, కాళీ సూర్యకాంత్ రెడ్డి, సెక్రెటరీ సొల్లేటి రఘు, వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రావు, జాయింట్ సెక్రెటరీ తిరుమలయ్య, ట్రెజరర్ చిట్టలూరి కార్తీక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ అభిషేక్, ఆనంద్ బాబు, అడ్వైజర్స్, ప్రసాద్, చలపతిరావు, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్, శేఖర్ బాబు, రాజురెడ్డి, కాలనీవాసులు, యాదగిరి, జగన్, మార్వాడి రాజు,ప్రశాంత్, ఆనంద్ కుమార్,గడ్డం రాజు, తదితరులు పిల్లలు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పిఎస్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన సిఐ. గోవింద రెడ్డి

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 15 మేడిపల్లి : 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. శుక్రవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను మేడిపల్లి సిఐ ఆర్.గోవిందా రెడ్డి, ఎగురవేసి అనంతరం ఆయన మాట్లాడుతూ, ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే మనం ఈరోజు జరుపుకుంటున్న జెండా పండుగ వాళ్ళ త్యాగాలు వృధా కానీవ్వకుండా దేశ సరిహద్దుల్లో సైనికులు అదేవిధంగా పోలీసులు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వాతంత్ర ఫలాలను అందిస్తున్నారని తెలియజేశారు. అలాగే పోలీసులను ఉద్దేశిస్తూ ప్రతి ఒక్కరు తమ వృత్తిని నిబద్ధతతో సేవాగుణంతో చేయాలని ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.

## ఐదేళ్ల బాలుడిపై లైంగిక దాడి.. హత్య

హబ్సిగూడ: ఐదేళ్ల బాలుడిపై లైంగిక దాడి చేసి, హత్య చేసిన ఘటన ఉప్పల్ ఠాణా పరిధిలో జరిగింది. ఈ నెల 12న రామంతాపూర్‌లో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బాలుడు కనిపించడం లేదని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. పోలీసులు సమీపంలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా.. బాధిత కుటుంబానికి సమీపంలో ఉంటున్న బిహార్‌కు చెందిన కమర్ అనుమానాస్పదంగా కనిపించాడు. అదుపులోకి తీసుకొని విచారిస్తే సమీపంలోని ముళ్ల పొదల్లో లైంగిక దాడి చేసి, హత్య చేసినట్టు అంగీకరించాడు. శుక్రవారం రాత్రి అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. బాలుడి మృతదేహాన్ని గాంధీకి తరలించినట్టు చెప్పారు.



## పటాన్చెరులో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### అందరి సహకారంతో అభివృద్ధిలో అగ్రగామిగా పటాన్చెరు

పటాన్చెరు : రాష్ట్ర ప్రభుత్వ సహకారం, ప్రజల తోడ్పాటుతో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్నామని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయం, ఎంపీడీవో, ఎమ్మార్వో, మార్కెట్ కమిటీ, వివిధ సంక్షేమ సంఘాల కార్యాలయాలతో పాటు, మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన పంద్రాగస్టు వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాలను ఎగురవేశారు. ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియా గా పేరుందిన పటాన్చెరులో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించేలా పటాన్చెరులో ప్రాథమిక పాఠశాల నుండి పీజీ కళాశాల వరకు ఆంగ్లం, తెలుగు మాధ్యమాల్లో విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం నుండి పాలిటెక్నిక్ కళాశాల సైతం విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. పేద మధ్యతరగతి ప్రజలకు వైద్యం భారం కాకూడదన్న సమన్నత లక్ష్యంతో గత రెండు సంవత్సరాల క్రితం పటాన్చెరు పట్టణంలో శంకుస్థాపన చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని.. అతి త్వరలో ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకతతో అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, డిఎస్పి ప్రభాకర్, తహసిల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, ఎంఈఓ నాగేశ్వర నాయక్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మాజీ జెడ్పిటిసి జైపాల్, గూడెం మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## పటాన్‌చెరు పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ జాతీయ పతాకావిష్కరణ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జీహెచ్ఎంసీ కార్యాలయం, చైతన్య నగర్, సరై, ముదిరాజ్ భవన్, వ్యాయామశాల, లయన్స్ క్లబ్, బ్లాక్ ఆఫీస్, సినర్జీ బ్రిజ్, ఆటో స్టాండ్, ఆల్విన్ కాలనీ తదితర ప్రాంగణాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. అనంతరం MDR ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు, కో–ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారు, MDR యువసేన సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, “స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరమరణాలు, వారి త్యాగ స్ఫూర్తి సదా మనసులో నిలిచి ఉండాలి. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. వేడుకల్లో పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో ప్రాంగణాన్ని మారుమోగించారు.ద



## సినీ దర్శకులు సూర్యతేజకు ఎంపీ వద్దిరాజు అభినందనలు

మెగాస్టార్, పద్మవిభూషణ్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ప్రముఖ సినీ దర్శకులు,స్కైరా క్రియేషన్స్ వ్యవస్థాపకులు సూర్యతేజ ఈనెల 20వతేదీన మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.ఈనెల 22వతేదీ సుప్రసిద్ధ సినీ హీరో చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలకు రెండు రోజుల ముందుగానే ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది అభిమానులు స్వచ్ఛందంగా హాజరై రక్తదానం చేయనున్నట్లు సూర్యతేజ చెప్పారు.ఈ సందర్భంగా రక్తదానం చేసే ప్రతి ఒక్కరికి 5 లక్షల ప్రమాద బీమా పత్రాన్ని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ప్రాంగణంలో 20వతేదీ ఉదయం 9గంటలకు ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందని సూర్యతేజ వివరించారు.ఇందుకు సంబంధించిన బ్రోచర్లను ఎంపీ రవిచంద్ర,ఆయన సన్నిహితులు రౌతు కనకయ్య,జూలూరు గౌరీశంకర్,మరికల్ పోత సుధీర్ కుమార్,పీఎల్ఎన్ పటేల్ లు శుక్రవారం సాయంత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేస్తున్న ఈ శిబిరం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ సూర్యతేజకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ఎంపీ వద్దిరాజును కలిసిన వారిలో సూర్యతేజతో పాటు చిరంజీవి అభిమానులు పంతం పవన్,చిన్ని,నేతి మహేష్, శివరామ్,మరెళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 16 ఆగష్టు 2025

## గాంధేయ మార్గంలోనే కేసీఆర్ తెలంగాణ సాధించారు

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**




హనుమకొండ, వాయిస్ టుడే: తెలంగాణ స్వరాష్ట్రాన్ని అధినేత కేసీఆర్ గాంధీజీ చూపిన అహింసా మార్గంలో సాధించారని.. సాధించిన తెలంగాణను 10 ఏండ్లలో దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఛీఫ్ విప్, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట భారతమాత, మహాత్మా గాంధీజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూల మాలలు వేశారు. అనంతరం జాతీయ జెండాను దాస్యం వినయ్ భాస్కర్ ఎగరవేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య కోసం అసువుబాసిన స్వతంత్ర సమరయోధులందరకీ కృతజ్ఞతలు తెలిపారు. భారత మాతకు స్వేచ్ఛావాయువులు అందించేందుకు మహాత్మా గాంధీజీ శాంతి మార్గంలో పోరాడారని కొనియాడారు. సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజ్‌గురు, చంద్రశేఖర్ అజాద్ వంటి ఎందరో ప్రాణాలను లెక్కచేయకుండా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడారని వినయ్ భాస్కర్ అన్నారు. దేశ స్వాతంత్ర్యం ఎందరో పోరాట ఫలితం అని, దేశాభివృద్ధిలో యువత భాగం కావాలని పిలుపునిచ్చారు. 20 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సమాజాన్ని మోసం చేసిందని విమర్శించారు. రేపటి భావి తెలంగాణ పౌరులకు పౌష్టికాహారం అందించలేని దుస్థితిలో తెలంగాణ ప్రభుత్వం అందని, గురుకుల విద్యార్థులకు ఇచ్చే గుడ్డుల్లోనూ కాంగ్రెస్ అవినీతికి పాల్పడుతోందని వివరించారు. తెలంగాణ ప్రజలకు మంచి చేసేది కేవలం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. వర్షాలతో తెలంగాణ అతలాకుతలం అవుతుంటే పాలకులకు పట్టడం లేదని, కనీస సహాయక చర్యలు చేపట్టకపోవడం దారుణమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు వరద సహాయక చర్యల్లో పార్టీ శ్రేణులు పాల్గొన్నామని అన్నారు. పేదలకు పార్టీ కార్యాలయం, గులాబీ శ్రేణులు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, సంకు నర్సింగ్ రావు, నల్ల స్వరూప రాణి రెడ్డి, ఇమ్మడి లోహిత రాజు, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, మేకల బాబు రావు, కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, నాయకులు జనార్దన్ గౌడ్, పులి రజినీకాంత్, రవీందర్ రావు, డివిజన్ అధ్యక్షులు చందర్, సదాంత్, చిన్న, కనకరాజు, ఖలీల్, అనిల్, సుహాస్, శ్రీనివాస్, విక్రమ్, కోటేశ్వర్ రావు, రాజు, శివ కుమార్, నాయకులు బచ్చు అనిల్, కటాపూర్ రాజు, వినీల్ రావు, ప్రశాంత్, రాకేష్ యాదవ్, శ్రీకాంత్, సృజన్, వినీల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 15 : 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా 21 డివిజన్ కాశీ బుగ్గ లోతుకుంట లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్గొండ రమేష్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాక జెండా ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల పోరాటల ఫలితంగా మనకు స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు వారందరినీ సందర్భంగా ప్రతి ఒక్క భారతీయుడు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ వేడుకలు డివిజన్ అధ్యక్షులు కొమ్ములసందీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా సినియర్ నాయకులు నీలం మధు, చెన్నమల్లు, కదారి లెనిన్, బొట్ల సదానంద, ప్రదీప్, పుష్ప, సోషల్ మీడియా వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఎన్ హెచ్ ఎస్ సి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ.

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 15 : 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో ఆధ్వర్యంలో నర్సంపేటలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఎన్ జి ఓ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 15 భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ప్రజలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారని, దేశ ప్రజలంతా ఐక్యంగా ఉండి మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండు బాబ్జీ, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కదారి సురేష్, నర్సంపేట కన్వీనర్ నూనె రంజిత్ కుమార్, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజ లక్ష్మి, చెన్నారావుపేట టౌన్ చైర్మన్ కారుపోతుల శ్రీదేవి, వైనాల రజిత లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి కొండా సురేఖ




హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: 79 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను హనుమకొండ జిల్లాలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం పరేడ్ వాహనంలో మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ లకు వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ప్రజలకు, అధికారులకు, కవులు, కళాకారులకు మంత్రి సురేఖ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర వివరాల నివేదికను మంత్రి కొండా సురేఖ చదివారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు జాతీయ భావాన్ని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. పలు దేశభక్తి గీతాలకు విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక ఫలితాల్లో జిల్లా టాపర్లుగా నిలిచిన పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కళాశాలల విద్యార్థులకు పదివేల చొప్పున ఎనిమిది మంది విద్యార్థులకు 80వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా విద్యాశాఖ అధికారులు అందజేశారు. విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం తో పాటు ప్రశంసా పత్రాలను అందించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఉత్తమ పనితీరుకుగాను ప్రశంసా పత్రాలను మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అందజేశారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, మహిళలు పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, తెలంగాణ చేనేత- టెస్కో, వ్యవసాయ, గృహ నిర్మాణ, మత్స్య, జిల్లా వైద్య ఆరోగ్య, ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను రాష్ట్ర పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ సందర్శించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు వ్యవసాయ పరికరాలను ప్రదర్శించగా మంత్రి, కలెక్టర్, సిపి, వాటిని తిలకించారు. మైనారిటీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విదేశీ విద్య నిధి పథకం కింద ముగ్గురు విద్యార్థులకు విదేశీ విద్య, విమానయాన ఖర్చులు సహా రూ. 61.71 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ముందుగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘనంగా స్వాగతం పలికారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధులను రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, డిసిపి షేక్ సలీమా,జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, కవులు, కళాకారులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం ఆలపించారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యుడు బస్వరాజు సారయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్ రావు, హనుమకొండ రాజేందర్, లక్ష్మి నారాయణ, ఎల్లయ్య, బంక సరళ, పులి అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో(జెఎన్ఎస్) తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లను ఈ నెల 25వ తేదీ నాటికి పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలోని భవనాలలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం ఎక్సలెన్స్ సెంటర్ లో స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న క్లాస్ రూమ్స్, ఎంతమందికి వసతి సదుపాయాలను కల్పిస్తున్నారనే వివరాలను జిల్లా యువజన క్రీడాధికారి గుగులోత్ అశోక్ కుమార్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు ఇప్పటివరకు చేసిన ఏర్పాట్లను పరిశీలించి ఎప్పటి వరకు పనులను పూర్తి చేస్తారని ఇంజనీరింగ్ అధికారులు, క్రీడల శాఖ అధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు ఈనెల 25వ తేదీ నాటికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసి ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ కు కావలసిన అన్ని ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ.ఈ సురేష్ బాబు, టీజీఎస్డీసీ ఇంజనీరింగ్ అధికారులు నరేందర్ రెడ్డి, రవీందర్, కోచ్ లు పాల్గొన్నారు.ం




## వడ్డేపల్లి దళిత సంక్షేమ సంఘం ఏకగ్రీవ ఎన్నిక

హనుమకొండ, వాయిస్ టుడే: హనుమకొండ మండలం వడ్డేపల్లి దళిత సంక్షేమ సంఘం నూతన కమిటీని శుక్రవారం వడ్డేపల్లి చర్చి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్లపల్లి రవీందర్ (JK), ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా నల్లా ఆశీర్వాదం ఎన్నికయ్యారు. ఈ కమిటీ పూర్తిగా సుమారు 50మందితో ఏర్పాటుచేయడం జరిగిందని నూతన అధ్యక్షులు తాళ్లపల్లి రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వడ్డేపల్లి ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి మరియు స్మశాన వాటిక ముందు ఉన్నటువంటి రోడ్డుపై వాణిజ్య సముదాయాల నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషిచేస్తామని వారు తెలిపారు.

## స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



కాజీపేట, వాయిస్ టుడే: దక్షిణ మధ్య రైల్వే భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో కాజీపేట లోని సికింద్రాబాద్ డివిజన్ ట్రైనింగ్ సెంటర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ డివిజన్ ఆర్గనైజింగ్ కమిషనర్ బక్క శోభ రాణి మరియు డ్రిస్టిక్ట్ ట్రైనింగ్ కమీషనర్స్ ఎర్ర ఏలీయా, కొంపెల్లి సునీత పాల్గొని జాతీయ పతాకం మరియు స్కాట్స్ అండ్ గైడ్స్ అర్గనేషన్ జెండాను ఆవిష్కరించారు. త్రివర్ణ పతాకం ఆవిష్కరణ అనంతరం డివిజన్ ఆర్గనైజింగ్ కమీషనర్ బక్క శోభ రాణి మాట్లాడుతూ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థిని, విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవ విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో విద్యార్థులు సమిష్టిగా ఉండి ఆర్గనైజేషన్ ను మరింత బలోపేతం చేయాలన్నారు. అలాగే ప్రజలలో మత్తు పదార్థాల పై అవగాహన కల్పించాలని, అలాగే ఆపద కాలంలో తక్షణ సహాయ చర్యలకు ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నాల సురేష్ బాబు, సత్రం గోపి, డి సంపత్ కుమార్, విద్యాసాగర్, శ్రీధర్, రాకేష్, మదన్ మోహన్, వంగాల శశికాంత్, సాజిద బేగం, మంజుల వాణి,తదితరులు పాల్గొన్నారు.




## సహకారసంఘాల పదవీకాలం పొడిగించడం హర్షనీయం

తొర్రూరు, ఆగస్ట్ 15 వాయిస్ టుడే : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలాన్ని తొడగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట పిఎసిఎస్ పాలకవర్గ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలలు పొడగించడంతో రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు.

సహకార సంఘాల ద్వారా రైతులకు ఆర్థిక , ఆర్థికేతర ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు దీర్ఘకాలిక రుణాలు, బంగారం తాకట్టు, వాహన, ఇతర రుణాలు అందజేస్తున్నారని, అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల విక్రయాలు చేపడుతున్నామన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలను ప్రతీ సీజన్‌లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు కె.జనార్ధన్ రాజు, ఉపేందర్ రెడ్డి,టీకు నాయక్, బానోత్ వెంకన్న,బాలు నాయక్, పాపిరెడ్డి, అన్నపురం రవి, యనమల ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## జాఫర్ ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 15 : వరంగల్ అండర్ రైల్వే గేట్ జాఫర్ ఆటోమొబైల్ షాప్ వద్ద శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించరు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆల్ టూ విల్లర్ మెకానిక్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి జాఫర్ జాతీయ జెండాను ఆవిష్కరించరు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ పాలితమే మనకు స్వాతంత్రం వచ్చి మనం స్వేచ్చ గా జీవిస్తున్నామని స్వాతంత్ర ఫలాలు అందరికి పూర్తి గా అందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ మెకానిక్ సభ్యులు యం.డి వాజిద్,మధు,శివ, రుబ్బులు,సంపత్, పరుశురాం,అక్రం, సందీప్, రవి, అనిల్ మల్సూర్,జావీద్,సాధీక్ మరియు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.



## కాజీపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

కాజీపేట, వాయిస్ టుడే: 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కాజీపేటలో వాడ వాడన ఘనంగా నిర్వహించారు. కాజీపేటలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో, ప్రభుత్వ ఐటిఐ, ఆసుపత్రులు, కూరగాయల మార్కెట్, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగరవేసి ప్రజలు స్వాతంత్ర్య వేడుకలను జరుపుకున్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి డివిజన్ లో ప్రతి గల్లీలో మరియు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ జెండా కార్యక్రమానికి హాజరై జాతీయ జెండా ఎగురవేసి కాలనీవాసులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రాయికల్ (వాయిస్ టుడే): కలిసికట్టుగా పనిచేస్తేనే సమస్యల పరిష్కారం లభిస్తుందని,దానికి అనుగుణంగా పాత్రికేయులందరూ సమిష్టిగా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షులు వాసరి రవి అన్నారు.రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాత్రికేయులంతా కలిసి సమిష్టిగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుతో పాటు,వ్యక్తిగత కుటుంబ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు.అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట జగదీశ్వర్,ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరీ సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య,పటేల్ నరేందర్ రెడ్డి,బొంగొని శ్రీనివాస్,ఏనుగంటి రవి,ఎండి రసూల్,వాసం లింబాద్రి,సింగనీ శ్యాంసుందర్,కళ్లెం శ్రీనివాస్, ఇమ్మడి విజయ్, లింబాద్రిగౌడ్, కిరణ్,మల్లేష్, రాజు, గంగాధర్, ప్రవీణ్, రాజేష్, షాకీర్, రషీద్, జితేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనపూర్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నాకున్న జెండా, ఎజెండా అభివృద్ధి మాత్రమే..**

**అమలవుతున్న ఒక్కో సంక్షేమ పథకం ఒక్కో చరిత్ర..**

**జాతీయ జెండాను ఆవిష్కరణలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



హనుమకొండ, వాయిస్ టుడే: భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెల్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా ఏర్పడిన స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రేయిన్ కోట్ లను మరియు మహిళలకు తడి, పొడి బుట్టలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం కడియం శ్రీహరి ఆవరణలో మొక్కను నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ భారతదేశ వ్యాప్తంగా ఎంతో గొప్పగా పండగ వాతావరణంలో ప్రజలందరూ నిర్వహించుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత దేశం గొప్ప దేశమని దేశానికి స్వాతంత్రం వచ్చి 78ఏళ్ళు పూర్తి చేసుకొని 79ఏటా అడుగుపెట్టామని తెలిపారు. గడిచిన 78ఏళ్లలో ప్రపంచంలో భారత దేశం ఒక బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందని, ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాలలో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. వివిధ రకాల సంస్కృతి, సంప్రదాయాలు, బాషలతో ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని వెల్లడించారు.

**రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైఉంది..**

భారతదేశం ఇప్పటికి భిన్నత్వంలో ఏకత్వంగా ఉండగలుగుతుంది అంటే దానికి కారణం రాజ్యాంగం మాత్రమేనని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. కానీ గడిచిన కొన్ని సంవత్సరాలుగా పాలకులు రాజ్యాంగానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారని, రాజ్యాంగ మూలసూత్రాలను దెబ్బతిసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి వారి నుండి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటేనే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. ఇటీవల లోక్ సభలో రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని లేవనేత్తారని అన్నారు. బీహార్ రాష్ట్రంలో ఓటర్ల సవరణ పేరుతో 65లక్షల మంది ఓటర్లను తొలగించారని ఎందుకు తొలగించారని సుప్రీం కోర్టు అడిగితే ఎలక్షన్ కమిషన్ దగ్గర సమాధానం లేదని అన్నారు. దీన్ని బట్టి చుస్తే రాజ్యాంగానికి ఎలాంటి ముప్పు ఉందో ప్రజలు గమనించాలని కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజలందరూ తొడ్పాటు అందించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహించాలని సూచించారు.

**నాకున్న జెండా, ఎజెండా అభివృద్ధి మాత్రమే..**

నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నాకున్న ఏకైక జెండా, ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమేనని కడియం తెలిపారు. కొంత మంది పని గట్టుకొని చేసే విమర్శలను పట్టించుకోనని అన్నారు. నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 900కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. కాలువలు మరమ్మత్తులు చేయడం ద్వారా ఘనపూర్ నుండి నవాబ్ పేట వరకు అలాగే అశ్వరావుపల్లి నుండి జీడికల్ చెరువు వరకు సాగు నీరు తీసుకురాగలిగామని అన్నారు. దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి రెండు పంటలకు సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. గతంలో రిజర్వాయర్లను, కాలువలను ఎవరు పట్టించుకోలేదని విమర్శించారు.

**అమలవుతున్న ఒక్కో సంక్షేమ పథకం ఒక్కో చరిత్ర..**

మరోపక్క రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లోనే 9వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించడం, సన్న బియ్యం పంపిణి, రేషన్ కార్డుల పంపిణి, ఇందిరమ్మ ఇల్లు ఒక్కో పథకం ఒక్కో చరిత్ర గా నిలుస్తున్నాయని కొనియాడారు. నియోజకవర్గ ప్రజలందరూ రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 55కోట్ల విలువైన పనులకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించామని అతి త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. రాష్ట్రంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపడమే తన లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

చేవెళ్ల...ఆగస్టు 15(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సందర్శించారు. నివాస ముంటున్న ప్రజలు ఇండ్ల లోపటికి వర్షపు నీరు వస్తున్నాయని ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. తక్షణమే ప్రజల సమస్యను తీర్చాలని మున్సిపల్ కమిషనర్ యోగేష్ కు ఆదేశించారు. ఏఎంసి చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాశెట్టి మోహన్, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో పంద్రాగస్టు వేడుకలు



కోదాడ ,ఆగస్టు15. ( వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ జండావిష్కరణ చేశారు.అనంతరం బార్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు ఆటలో,పాటలో ఇతర అన్ని రంగాల్లో ప్రావీణ్యం కల్గివున్నారన్నారు.గత 3 రోజులుగా న్యాయవాదులు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్,జూనియర్ సివిల్ జడ్జిలు కె.భవ్య, జాకీయా సుల్తానా, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య,గేమ్స్ కార్యదర్శి రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, ఎస్.రాధాకృష్ణ మూర్తి,మేకల వెంకట్రావు,డి. నాగార్జునరావు, శరత్ బాబు,రంజాన్ పాషా,గట్ల నర్సింహారావు,ఈదుల కృష్ణయ్య,యడ్లపల్లి వెంకటేశ్వరావు, రామిరెడ్డి, కోడూరు వెంకటేశ్వరరావు, హుస్సేన్, చలం, నవీన్, మురళి, రహీం,రాజు,పాషా, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

**అలరింపజేసిన చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు**



వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 15 : వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలా వరంగల్ మైదానంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లా ప్రగతి గురించి వివరించారు.

కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్ లతో కలిసి స్వాతంత్ర సమరయోధులను సన్మానించారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించారు.


స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల వివరాలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన స్టాల్స్ లను మంత్రి సందర్శించారు. ఈ వేడుకల్లో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనమండలి సభ్యులు బస్వారాజు సారయ్య, శాసనసభ్యులు కె ఆర్ నాగరాజ్, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వైసిపి శుభం, డిఆర్ ఓ విజయలక్ష్మి స్థానిక ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది స్వాతంత్ర సమరయోధులు ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 16 ఆగస్టు 2025

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 15: 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం 08.30 గంటలకు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పి రోహిత్ రాజు జాతీయ జెండాను ఆవిష్కరించి,అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృభూమి కోసం ఎందరో మహానీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి మనకు సమకూర్చిపెట్టిన ఈ స్వాతంత్ర్య భారతదేశం నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని,ఈ సందర్భంగా ఆ మహానీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం వంటి జాతీయ పండుగలు సమాజానికి మన వంతు సేవలను ఏ విధంగా అందజేయాలో గుర్తు చేస్తాయని అన్నారు.పోలీస్ అధికారులు,సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని,పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతిఒక్కరిని సమానంగా చూడటం,ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్థకత అని అన్నారు.భిన్న భాషలు,భిన్న జాతులు,భిన్న మతాల కలయిక మన భారత దేశం అని,ఇన్ని విభిన్న సంస్కృతి, సాంప్రధాయలున్న వ్యక్తులు లేదా సమూహాల మధ్య సామరస్యం మరియు ఐక్యత భిన్నత్వంలో ఏకత్వాన్ని సూచిస్తుందని,భారతీయులుగా పుట్టినందుకు మనందరం గర్వపడాలన్నారు. ప్రతిఒక్కరూ తమ పనిని మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందు కోవాలని,మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్య క్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ,ఏఆర్ డిఎస్పీ సత్య నారాయణ,ఎస్బి ఇన్స్పెక్టర్లు సీ.హెచ్ శ్రీనివాస్, ఇ.శ్రీనివాస్ డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,కార్యాలయ ఏఓ మంజ్యా నాయక్ సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






## లయన్స్ క్లబ్‌చే గురుకుల కళాశాలకు కుర్చీలు అందజేత

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఆగస్టు-15 వాయిస్ టుడే: సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత డెబ్బై తొమ్మిదవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మున్సిపల్ పరిధి శాస్త్రినగర్ లో శుక్రవారం స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ విజ్ఞప్తి మేరకు, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జూపల్లి తిరుమల్ రావు లు తమ సొంత ఖర్చులతో పదిహేను కుర్చీలను ఉపాధ్యాయుల సౌకర్యార్థం క్లబ్ ప్రతినిధులతో కలిసి కళాశాలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెండు వందల సంవత్సరాల పాటు దేశాన్ని ఏలిన బ్రిటిష్ పాలకుల కబంధహస్తాల నుండి భరతమాత దాస్య శృంఖలాలకు విమోచన కలిగించిన భారత ప్రభుత్వం దేశ స్వాతంత్ర్య సముపార్జనకు అహర్నిశలు కృషి చేసిన త్యాగమూర్తుల స్ఫూర్తిని స్మరించుకుంటూ, ప్రతి ఏటా ఆగస్టు పదిహేను న దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలలు, కార్యాలయాలలో దేశ సమగ్రత, ఐక్యమత్యాన్ని చాటుతూ, మువ్వన్నెల జెండాను ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకుంటారని తెలిపారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు క్లబ్ ప్రతినిధులతో కలిసి అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడుతూ, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, మూడు వందల ఇరవై జి , జి.ఈ.టి మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా హంగర్ రిలీఫ్ కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్ సభ్యులు పిట్టల వెంకటేశం, ఆడెపు సదానందం, దాసరి ప్రసాద్, కళాశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్, వైస్ ప్రిన్సిపల్ రాజ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పతాక ఆవిష్కరణ వేడుకలు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-15 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో పూసాలలో డెబ్బై తొమ్మిదవ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు దేశభక్తుడై మనమంతా జీవించాలని నిరంతరం ఎంతోమంది మహానీయుల జీవిత చరిత్ర ఆదర్శంగా తీసుకొని సమాజ శ్రేయస్సు కోరుకుంటూ జ్ఞాన , శీల ఏకత సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం డైరెక్టర్, గడ్డం శంకర్, వేగోళం మల్లేశం, గడ్డం అంజి, వేగోళం సుమన్, బండి శ్రీనివాస్, వేగోళం అనిల్, వేగోళం మధుకర్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హుజూర్‌నగర్ ఆగష్టు15( వాయిస్ టుడే ప్రతినిధి): 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు హుజూర్ నగర్ లో ఘనంగా జరిగాయి. అన్ని శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు తమ కార్యాలయాలలో జాతీయ జెండా ను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు తహసీల్దార్ నాగార్జునరెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఎంపిడిఓ లావణ్య, సీఐ చరమందరాజు, ఎస్ఐ మోహన్ బాబు, ఎక్సైజ్ సీఐ నాగార్జునరెడ్డి, ట్రాన్స్ కో డీఈ వెంకటకృష్ణయ్య, ఎఈ రాంప్రసాద్, సబ్ జైల్ స్టేషన్ అధికారి మంగ్తా, ఎపిఓ సౌజన్య, డిప్యూటీ తహసీల్దార్ నాగేందర్, ఆర్ఐ లు షరీఫ్ గాలి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ ఆగస్టు 15 ( వాయిస్ టుడే ప్రతినిధి) 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అధ్యక్షతన ముఖ్యఅతిథిగా శ్రీ అలవాల చంద్రయ్య, పొనుగుపాటి వెంకటేశ్వరరావు విశ్రాంత ఉద్యోగులు పాల్గొని జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ సుమారు 200 సం.రాల పాటు పాలించిన బ్రిటిష్ వారి పాలన నుంచి కొన్ని వేలమంది దేశభక్తులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలితే నేడు మనం అనుభవిస్తున్నా ఈ స్వాతంత్ర్యం వచ్చిందని వారి ఆశయాలను, ఆశలను నిజం చేస్తూ 2014 లో భారతీయ జనతా పార్టీ శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా భారతదేశం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంతో స్వదేశీ వస్తు వినియోగం అనే నినాదంతో భారతదేశం నేడు ప్రపంచంలోనే అతిపెద్ద నాలుగవ ఆర్థిక వ్యవస్థ గల దేశంగా ఎదిగిందని కొనియాడారు. ఆపరేషన్ సింధూర్ లాంటి వాటి వలన నేడు శత్రుమూకలు మన దేశం వంక చూడాలంటేనే భయపడే విధంగా ప్రధానమంత్రి పని చేస్తున్నారని అదేవిధంగా రాబోయే మూడేళ్లలో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గల దేశంగా కావడంతోపాటు 2047 కల్లా భారతదేశం పూర్తిస్థాయి అభివృద్ధి చెందిన దేశంగా అయ్యే విధంగా భారతీయ జనతా పార్టీ శ్రీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఆ దిశగా పనిచేస్తుందని తెలిపారు. అదేవిధంగా భారతదేశం విశ్వ గురువుగా వర్ధిల్లుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేనుమకొండ రామరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, కంటు నాగరాజు, చుక్క హరీష్, సాధనాల నాగరాజు, ఐల వీరయ్య మరియు తదితర కార్యకర్తలతో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జమ్మికుంట ఆగస్టు 15 (వాయిస్ టుడే) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని కార్యాలయం నందు 79 వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్, లు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ పౌరులందరూ ఏకమై, ఎందరో ప్రాణాలు త్యాగం చేయడం వల్లనే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే మన భారతదేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు భానుచందర్, ఎండి ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి. దయ్యాల సుధాకర్, వల్పిరెడ్డి శ్రీనివాస్, తోడేటి. ఎల్ల స్వామి, కొలుగురి నరేష్, కొండ విజయకుమార్, బడుగు రవికుమార్, అంబాల రాజు, అంబాల శ్రీరామ్, రచ్చ రవి కృష్ణ, నాగపురి రాజు, పెద్ది సంతోష్, అంబటి. శ్రీకాంత్, నవీన్, ప్రముఖ వ్యాపారవేత్త అయిత మోహన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.





## రామవరప్పాడులో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం : యార్లగడ్డ

గన్నవరం : నిరుపేద కార్మికుల ఆకలి తీర్చేందుకు రామవరప్పాడు గ్రామంలోనూ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం పక్కనే నూతనంగా ఏర్పాటు చేయనున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం యార్లగడ్డ టిడిపి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, రామవరప్పాడు రెండుచోట్ల అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా తొలి విడతలో నియోజకవర్గ కేంద్రమైన గన్నవరంలో అన్న క్యాంటీన్ మంజూర అయిందని చెప్పారు. పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తొలినాళ్లలో అన్న ఎన్టీ రామారావు కిలో బియ్యం రెండు రూపాయల పథకాన్ని ప్రవేశపెట్టగా ఆ పథకం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది పేద ప్రజలకు ప్రయోజనం కలిగిందన్నారు. పట్టణంలోని నిరుపేదలు, కూలీలు, కార్మికుల ఆకలి తీర్చేందుకు చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్ లను ఏర్పాటు చేశారని ఇవి పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ఒక అన్నక్యాంటిన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిశ్చయించిందని వివరించారు. ఈ కాంటీన్ ను నిరుపేద కార్మికులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గోడపాటి తులసి మోహన్ సెక్రటరీ బోడపాటి రవి, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, చీమాట రవి వర్మ, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దొంతు చిన్న, ఆరుమళ్ళ కృష్ణారెడ్డి,దయ్యాల రాజేశ్వరరావు, మూల్పూరి సాయి కళ్యాణి, మేడేపల్లి రమ, గన్నవరం పట్టణ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్, మద్దినేని వెంకటేశ్వరరావు , కొమ్మరాజు సుధీర్, కసారినేని రంగబాబు, పడమట రంగారావు, బస్సే నాగా ప్రసాద్, బస్సే సరిత, తీరివిధి నరేష్, అన్నే జ్యోతి, మహ్మద్ రఫీ, తంగిరాల శ్రీనివాసరావు, జస్థి తాతరావు, చాలాసాని సత్యనారాయణ,నాదెండ్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## శంకర్ పల్లిలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చేవెళ్ల...ఆగస్టు 15(వాయిస్ టుడే)శంకర్ పల్లి మున్సిపల్, మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకయ్య గౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సురేందర్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య, ఎల్వెర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ కార్యదర్శి ఉమ, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఏఎంసి చైర్ పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి, అరుణోదయ క్లబ్ వద్ద అధ్యక్షుడు పాండురంగా రెడ్డి, రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద ప్రముఖ న్యాయవాది మహేష్ సింగ్ జాతీయ జెండాలను ఎగరవేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## మొయినాబాద్ బాకారం ఎస్ కే ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ కలకాలం

**ఫామ్ హౌస్ పై మొయినాబాద్ పోలీసుల దాడులు.**

**బిఫామ్ హౌస్ మొత్తం 50కి పైగా స్త్రీలు ,పురుషులు ఆఫ్రికన్లు.**

**బిముగ్గురికి డ్రగ్స్ పాజిటివ్ పోలీసులు**

చేవెళ్ల... ఆగస్టు 15(వాయిస్ టుడే)చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మున్సిపల్ పరిధిలో బాకారం లోని ఎస్ కే ఫామ్ హౌస్ పై పోలీసుల దాడులు. ఫామ్ హౌస్ మొత్తం 50 కి పైగా స్త్రీలు ,పురుషులు ఆఫ్రికన్లు. డ్రగ్స్ గంజాయి, సేవిస్తునారిని పోలీసులకి సమాచారం .ముగ్గురికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చిందని పోలీసులు తెలిపారు. ఫామ్హౌస్కు చేరుకున్న ఇమిగ్రేషన్ అధికారులు. ఇంకా పూర్తిగా వివరాలు తెలియాల్సి ఉంది.

# రక్తదానం పునర్జన్మకు సంజీవని: బుడిగె శ్రీకాంత్



జమ్మికుంట ఆగస్టు 15 (వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణంలో హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వినాయక గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ వొడితల ప్రణవ్ బాబు హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ప్రజారంజక పథకాలను హుజురాబాద్ ప్రజలకు అందిస్తున్నటువంటి ప్రణవ్ బాబు జన్మదినం ఒక వేడుకగా మాత్రమే కాకుండా, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఒక మహత్తర రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యువజన కాంగ్రెస్ సైనికులుగా గర్వపడుతున్నామని అన్నారు. ప్రాణాన్ని మించింది ఇంకొకటి లేదు. ప్రాణాన్ని రక్షించేది రక్తదానం అలాంటి ఈ పుణ్యకార్యంలో యువజన కాంగ్రెస్ సైనికులు అందరూ తమ విలువైన సమయం, శక్తి రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని రక్షించే గొప్ప సేవ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మనం రక్తదానం చేస్తున్నామంటే, రేపు అనాథలకో లేదా ఆకస్మాత్తుగా ప్రమాదానికి గురైన వారికో, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికో కొత్త జీవితాన్ని అందించడంలో ఈ రక్తదానం గొప్ప సంజీవని అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. ఇదే మానవత పథంలో యువత అంతా కూడా ఏకమై సమాజసేవలో పాలుపంచుకోవాలని కోరుకుంటూ వొడితల ప్రణవ్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం సేవ చేసేందుకు ఆ భగవంతుని కృప ఉండాలని, రాబోయే రోజుల్లో గొప్ప గొప్ప పదవులు అధిరోహించి, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మన్నలను మరింత గొప్పగా పొందాలని కోరుకుంటున్నామని అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు సందర్శించి రక్తదానం చేసిన రక్త దాతలు అందరికీ ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపి, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే, మానవత్వ ధోరణితో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు రెడ్ క్రాస్ సొసైటీ వారికి వైద్య సిబ్బందికి, రక్తదాతలందరికీ బుడిగె శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కులతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలి

### కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

హుజురాబాద్ ఆగస్టు 15 (వాయిస్ టుడే): కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం కూడా వెంటనే ఇవ్వాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద కుటుంబాల పెళ్లిళ్ల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం చాలామంది జీవితాల్లో ఆసరా అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా కళ్యాణ లక్ష్మి పేరిట లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వము వచ్చిన తర్వాత వేల పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ తులం బంగారం ఎప్పుడు ఇస్తారో చెప్పాలన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అర్హులందరికీ పంపిణీ చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక, జమ్మికుంట మొత్తం 13,01508 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అలాగే నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 15,91,500 రూపాయల విలువ గల 63 చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 15: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి పోలీస్టేషన్‌లో SI రాజ కుమార్ , మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశీల, తహసిల్దార్



కార్యాలయంలో ఇన్చార్జి తహసిల్దార్ భూపేష్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ ,రైతు వేదిక వద్ద ఏవో ప్రణీత ,ప్రభుత్వ పాటశాలలో ప్రధానోపాధ్యాయుడు భూమయ్య, శాతవాహన యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు నల్లగొండ అనిల్ కుమార్ గౌడ్, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పెగ్గర్ల సురేష్, జాతీయ జెండాను ఆవిష్కరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో ఆటపాటలతో తీరంగా ర్యాలీ నిర్వహించారు.



## గ్రామ గ్రామాన వొడితల ప్రణవ్ బాబు జన్మదిన వేడుకలు

జమ్మికుంట ఆగస్టు 15 (వాయిస్ టుడే): జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామంలో ఎన్ ఎస్ యు ఐ జమ్మికుంట మండల అధ్యక్షుడు వాసాల సుధీర్ ఆధ్వర్యంలో జనహృదయనేత హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రణవ్ బాబు ఎల్లవేళలా సుఖసంతోషాలతో ప్రజల మన్ననలు పొందుతూ ప్రజా శ్రేయస్సులో ముందుకు పోవాలని కోరుకుంటూ కేకు కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోశాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చిలుముల రామస్వామి, గుడిశాల రఘుపతి, జక్క చంద్రమౌళి, జక్కే రవి, వాసాల రమేష్, శ్రీనివాస్ , కిరణ్, నరసయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సేవలకు ప్రశంసలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 15:స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీడీవో భీమ జయ శిల ,తహసిల్దార్ కార్యాలయ రికార్డు అసిస్టెంట్ విద్యాసాగర్ లకు ప్రశంసా పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వీరి సేవలను గుర్తించినందుకు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది ,పలువురు ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.



## టా ప్ర ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హుజురాబాద్ ఆగస్టు 15 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ హుజురాబాద్ శాఖ అధ్యక్షుడు శనిగరం నరేందర్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ రోడ్డులో గల స్థానిక శ్రీ వెంకటేశ్వర మ్యారేజ్ బ్యూరో మరియు మమతా వైన్డింగ్ వర్క్స్ ఆవరణలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టా ప్రా కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కొరకు పోరాడి అమరులైన త్యాగ వీరుల సేవలు దేశ ప్రజల గుండెల్లో ఎల్లప్పుడూ అజరామరంగా నిలుస్తాయని అన్నారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అసమానతలు లేని సమాజాన్ని నిర్మించి పౌరులందరూ స్వేచ్ఛగా జీవించునట్లు బాధ్యత వహించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యము సిద్ధించినట్లు నీ తెలియజేసినారు.దేశ స్వాతంత్ర్యాన్ని సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ప్రతి పౌరుడు ఒక సైనికునిగా ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ గౌరవ అధ్యక్షుడు కట్టా నాగభూషణాచారి, ఉపాధ్యక్షుడు బోంగోని వెంకటయ్య, హుజూరాబాద్ శాఖ ప్రధాన కార్యదర్శి చీకట్ల సమ్మయ్య, కోశాధికారి మండల వీరస్వామి, మాజీ కౌన్సిలర్ పాల కిషన్, దాసరి మల్లేశం, గౌరీశెట్టి సాంబయ్య, తాటిపాముల కనుకయ్య, ముక్క ఐలయ్య, దొంత హరికిషన్, పెద్దపేట రమేష్, గూడూరి స్వామి రెడ్డి, మేకల మొగిలయ్య, తిరునహరి సనత్ కుమార్, గాజ గంగయ్య, గాజర్ల బుచ్చి రాజం మరియు పాల్గొన్నారు.



## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా మాడిశెట్టి గంగయ్య

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 15: దేశ పల్లి గ్రామ బిసి ఎస్సి ఎస్టీ జేఏసీ కార్యవర్గం ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులు గా మడిశెట్టి గంగయ్య ,ఉపాధ్యక్షులు గా కొంకటి దిలీప్ ,ప్రధాన కార్యదర్శి గా కట్కూరి సుధాకర్, గౌరవా అధ్యక్షులు గా బుర్గు మోహన్ ,కొసఆధికారి గా బత్తిని అనిల్ మరియు కార్యవర్గ సభ్యులు గా కట్కూరి ఆంజనేయులు, కుర్మా రవి, మనోహర్ , ఎం ముత్తయ్య తదితరులు లను ఎన్నుకున్నారు.



## ఉత్తమ సేవా అవార్డు పొందిన రవాణా శాఖ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్


వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 15 : 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పోలీస్ పర్యట గ్రౌండ్లో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ ఆది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గీతే ల చేతులమీదుగా వంశీధర్ అందుకున్నారు . ఈ సందర్భంగా పలువురు అధికారులు, రవాణా శాఖ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## కోరెం ప్యాక్స్ లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 15: కోరేం ప్యాక్స్ లో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం కోరెం సింగిల్ విండోస్ చైర్మన్ ప్యాక్స్ జిల్లా ఫోరం అధ్యక్షులు తీపిరెడ్డి కిషన్ రెడ్డి జెండా ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ పులి హన్మాండ్లు,యూవీ లక్ష్మారెడ్డి పెండ్యాల కిష్టారెడ్డి,ఎరగడ్డం స్వామిరెడ్డి,ఏ తిరుపరెడ్డి ,డబ్బు రాధ వెంకటరెడ్డి నాయకులు ఎక్స్ ఎంపీటీసీ మమత సుజన్ రెడ్డి, ఎక్స్ ఉపసర్పంచ్ కొమ్ముల ఆనందరెడి,ఇతర నాయకులు గ్రామ ప్రజల్యుపాల్గొన్నారు.ద

## శ్రీ రాజరాజేశ్వర జలాశయంలోకి గోదావరి జలాలు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 15బీ ఏడాది అనంతరం శ్రీపాద ఎల్లంపల్లి నీరు ఎత్తిపోతల ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మానువాడ శ్రీరాజరాజేశ్వర జలాశయం (మధ్య మానేరు) జలాశయం లోకి గల గల పారుకుంటూ తరలుతుంది .నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీ ఎత్తు వస్తున్న నేపథ్యంలో ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు గోదావరి జలాలు తరలిస్తున్నారు. గతేడాది వర్షాకాలం ఆరంభంలో సరైన వర్షాలు కురవక మిడ్ మానేరులో నీటి నిలువలు అడుగంటాయి. 2024 జూలై 28 నుంచి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి వయా నంది మేడారం లక్ష్మీపూర్ ల నుంచి ఎత్తిపోతల ద్వారా వరద కాలువలోకి నీరు ఎత్తిపోశారు. సుమారు 14 టీఎంసీల మేర నీటిని వరద కాలువ మీదుగా మధ్య మానేరు ప్రాజెక్టుకు తరలించారు. గత రెండు రోజుల నుండి ఎల్లంపల్లి నీటిని వరద కాలువకు వదులుతుండగా ప్రస్తుతం శ్రీరాజరాజేశ్వర జలాశయంలోకి 6,160 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా ఎల్లంపల్లి జలాశయం నుండి 5610 క్యూసెక్కులు మూలవాగు నుండి 550 క్యూసెక్కుల నీరు జలాశయంలోకి వచ్చి చేరుతుంది.జలాశయం సామర్థ్యం 27.55 టీఎంసీలు కాగా జలాశయంలో 8.60 టీఎంసీల నీరు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎల్లంపల్లి నుండి భారీగా నీరు వస్తుండడంతో అధిక సంఖ్యలో జాలర్లు చేపలను పడుతున్నారు.

## త్రివర్ణ శోభలో చిన్నారి

### స్వాతంత్ర్య వేడుకల్లో మనసులను హత్తుకున్న దేశభక్తి



పెద్దవంగర, ఆగస్టు 15 (వాయిస్ టుడే) ఉదయం దేశమంతా దేశభక్తి ఉత్సాహంతో నిండిపోగా, తొర్రూరు డివిజన్ పిఏసిఎస్ కార్యాలయంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలు ప్రత్యేకంగా మెరిశాయి. జాతీయ పతాకం రెపరెపలాడుతూ, దేశభక్తి గీతాలు మార్మోగుతున్న వేళ, త్రివర్ణ దుస్తులు ధరించి, చేతిలో జెండా పట్టుకున్న ఓ చిన్నారి అందరి చూపును తనవైపు తిప్పుకుంది. కేసరి త్యాగం, తెలుపు శాంతి, ఆకుపచ్చ అభివృద్ధిని ప్రతిబింబించిన ఆ దుస్తులు, ఆమె కళ్లలో మెరిసిన దేశభక్తి జ్యోతి, ముఖంపై అమాయక చిరునవ్వుతో కలిసిపోతూ ఒక ప్రేరణగా నిలిచాయి. జెండాను గర్వంగా ఊపుతూ నిలిచిన ఆ రూపం కేవలం ఒక అందమైన క్షణం కాదు, భవిష్యత్ భారతానికి ప్రతీకగా అనిపించింది.